కంబిధర్మవరం, కాశ్మీర్, బెంగుళూర్, బెనారస్ పట్టుచీరలకు
మెహెర్ కాత్ షాప్
విజయవాడ

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. No H: 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సం. సంచిక 41

కవిరాజ్ ఎన్ ఎస్ సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
18/1 & 19, లాయిడ్ రోడ్, కలకత్తా-1

విజయవాడ, బుధవారం 11-5-1966 THE ANDHRA PATRIKA MORNING 6 పుటలు : 10 పైసలు

తూర్పుపాకిస్తాన్‌లో మిజోలకు గెరిల్లాశిక్షణ: 3 కేంద్రాలు ఏర్పాటు

రాజ్యసభలో స్వరణ్ సింగ్ వెల్లడి

మిజో-నాగవిద్రోహుల సాన్నిహిత్యంపై ప్రభుత్వం నిఘా: విదేశాంగమంత్రి వివరణ

న్యూఢిల్లీ, మే 10 :

మిజో తిరుగుబాటుదారులకు శిక్షణ నిచ్చేందుకు తూర్పు పాకిస్తాన్‌లో మూడు కేంద్రాలు వున్నాయని విదేశాంగ శాఖ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు రాజ్యసభలో వెల్లడించారు.

నాగవిద్రోహులకు తూర్పుపాకిస్తాన్‌నుంచి అందుతున్న సహాయానికి తోడు, మిజోలకు అక్కడ శిక్షణ లభిస్తోందని ఆయన అన్నారు.

మిజో, నాగవిద్రోహుల మధ్య నానాటికి అధికమవుతున్న సహకారాన్ని గురించి దేశీయాంగ, రక్షణ మంత్రిత్వశాఖలు శ్రద్ధగా పరిశీలిస్తున్నాయని ఆయన చెప్పారు.

ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని అంతటిని పూర్తిగా ఆకళింపు చేసుకొన్నది. పరిస్థితిని ఎదుర్కొనడానికి, రక్షణ చర్యలను ప్రతిఘటన చర్యలను తీసుకొంటాము అని ఆయన చెప్పారు.

తూర్పుపాకిస్తాన్‌లో మిజో తిరుగుబాటుదారులకు శిక్షణను యివ్వడానికి కేంద్రాలు వున్నాయన్న విషయంలో ప్రభుత్వానికి విశ్వసనీయమైన వార్తలు అందాయన్నారు. అయితే మిజో గెరిల్లాలకు చైనా నిపుణులు శిక్షణ [illegible] తయారు చేయడం లేదని చెప్పారు.

[illegible] రోజుల క్రిందట హారణాపిలో చైనా యుద్ధసామగ్రి కర్మాగారం అభివృద్ధి నిమిత్తం మరో 25 మిలియన్ డాలర్ల అప్పు యివ్వమని అమెరికాను కూడా కోరివున్నది.

"ఇలాంటి పనులను మనం చేయదలచుకోలేదు. ఇలాంటి కార్యక్రమాన్ని చేబట్టాలన్న ఉద్దేశం కూడా మనకులేదు" అని ఆయన స్పష్టం చేశారు.

శ్రీ జైరామ్‌దాస్ దౌలత్‌రామ్ ప్రశ్నకు శ్రీ స్వరణ్‌సింగ్ జవాబిస్తూ, మిజో తిరుగుబాటుదారులు తూర్పుపాకిస్తాన్‌లో ప్రవేశించి, కొన్ని ఆయుధాలు పరికరాలతో తిరిగి వచ్చారని చెప్పారు.

పాకిస్తాన్ అందజేస్తున్న సహాయం గురించి ప్రభుత్వం తనదగ్గరవున్న సమాచారాన్ని అంతటినీ సభవారికి అందజేయగలదా అని అడుగగా, పాకిస్తాన్‌తో వ్రస్తుతం చర్చలు సాగుతున్నందువల్ల ఇప్పుడే ఆ సమాచారాన్ని అందజేయడం కొద్దిగా తొందరపాటు కాగలదని మంత్రి అన్నారు.

పాకిస్తాన్‌తో వివిధమైన మంతనాలు పురోగతిలో వున్నాయని పలువురు సభ్యులు ఒక్కసారిగా ప్రస్తావించారు.

చర్చలు అంటే పాకిస్తాన్ ప్రభుత్వంతో మనం జరుపుతున్న ఉత్తరప్రత్యుత్తరాలు, వివిధ అంశాలపై దస్త్రాలు జరుగుతున్న సంభాషణలు అని అర్థమని మంత్రి జవాబిచ్చారు.

భారత—పాకిస్తాన్ పోరాటం సమయంలో నిర్బంధించిన వ్యక్తులను తిరిగి అప్పజెప్పడం వంటివి కూడా ఇందులో వున్నాయన్నారు.

మిజో తిరుగుబాటుదారులకు అందుతున్న సహాయం స్వభావం గురించికూడా పాకిస్తాన్‌తో ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతున్నా మన్నారు.

అజ్ఞాతవాసులు, మిజో తిరుగుబాటుదారుల మధ్య సహకారాన్ని గురించి, 2000 మంది నాగాలు మిజోజిల్లాలోనికి ప్రవేశించిన విషయాన్ని గురించి శ్రీ రామారెడ్డి ప్రశ్నించగా సభ్యుని అనుమానాన్ని ధృవపరచుటంతప్ప తన దగ్గర వేరేసమాచారం లేదన్నారు.

బర్మా సహకారం : దినేష్‌సింగ్ ప్రకటన

బర్మా భూభాగంగుండ తూర్పుపాకిస్తాన్‌లోనికి ప్రవేశించకుండాను, బర్మా భూభాగంలోనే స్థావరాలు ఏర్పాటు చేసుకోనకుండాను అజ్ఞాత నాగవిద్రోహులను, మిజో తిరుగుబాటుదారులను నిరోధించడంలో బర్మా ప్రభుత్వం, భారతప్రభుత్వంతో సహకరిస్తోందని విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడు రాజ్యసభలో చెప్పారు.

చైనా, పాకిస్తాన్‌ల ముప్పును ఎదుర్కొనడానికి సిద్ధంగా వున్నట్లు ప్రభుత్వం ఒకవైపు ప్రకటిస్తూనే, తొమ్మిది సంవత్సరాలుగా నాగవిద్రోహులను ఎందువల్ల అణచలేకపోయిందని శ్రీ జగత్‌నారాయణ ప్రశ్నించారు.

విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ జవాబిస్తూ, విదేశీదురాక్రమణను ఎదుర్కొనేందుకు సన్నాహాలు చేయడానికి, అంతరంగిక పరిస్థితిని ఎదుర్కొనడానికి తేడా వున్నదన్నారు.

రూ 22 కోట్లతో దంత్వారా భద్రాచలం, కొవ్వూరు రైల్వేలైను

ప్రతిపాదనను కేంద్రం శ్రద్ధగా పరిశీలిస్తున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, మే 10 :

రూ. 22 కోట్లతో దంత్వాలా—భద్రాచలం రైలు మార్గాన్ని నిర్మించే పథకం, భద్రాచలం—కొవ్వూరు రైలు మార్గం నిర్మించే విషయం భారత ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తోందని భారత ప్రభుత్వ రైల్వేశాఖా మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ తమకు వ్రాశారని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈ వేళ 'ఆంధ్రపత్రిక' ప్రతినిధికి తెలియజేశారు.

దంత్వాలా— భద్రాచలం రైలుమార్గం దర్యాప్తు నివేదిక పూర్తి అయిందనీ, కొవ్వూరు, భద్రాచలం మార్గం దర్యాప్తు జరుగుతోందని కూడా వారు చెప్పారు.

ఈ రెండు పథకాలను వాల్తేరు ప్రణాళిక

మిగతా 2 వ పేజీలో,

చైనా కొత్త అణ్వస్త్ర పరీక్ష

భారత్ భద్రతకు ప్రమాదం

అణు పరిజ్ఞాన సమగ్రాభివృద్ధికి గట్టి కృషి : ఇందిర, స్వరణ్‌సింగ్‌ల హామీ

న్యూఢిల్లీ, మే 10 :

అణుశాస్త్ర విజ్ఞానాన్ని, అణుశక్తిని పెంపొందించుకోవటానికి అన్నిరకాల కృషి జరుగుతూనే వున్నదనీ, అయితే శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తిని అభివృద్ధి చేసుకోవాలన్న భారత విధానం అలాగే కొనసాగుతుందనీ, పౌరవ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు లోక్‌సభలో చెప్పారు.

చైనా ఇటీవల జరిపిన అణ్వస్త్ర పరీక్ష, భారత్ భద్రతకు ప్రమాదకరమని ఆయన అంగీకరించారు.

అణుశాస్త్ర పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకునేందుకు, శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తిని వినియోగించుకొనేందుకు, భారత్ పలువుతున్న కృషి, చైనా అణ్వస్త్ర ప్రమాదం విషయంలో భారత్ అనుసరిస్తున్న నిర్దిష్ట విధానాన్ని మార్చివున్నదని ప్రధాని శ్రీమతి గాంధీ తెలిపారు.

చైనా, అణ్వాయుధాలతో, వీకూ చింతా లేకుండా ఏ దేశం మీదనైనా దాడి చేయగల దన్న అభిప్రాయం పొరపాటని కూడా ఆమె అన్నారు. భారతదేశం ఒకటి రెండు అణు బాంబులను తయారు చేసుకున్నట్లయితే ప్రయోజనం కలుగుతుందన్న భావాన్ని కూడా ఆమె త్రోసిపుచ్చారు.

శ్రీ స్వరణ్‌సింగ్ ప్రధాని వ్యాఖ్యలను వివరిస్తూ, 'అణ్వస్త్ర పరిజ్ఞానాన్ని పీలైనంత' ఎక్కువగా అభివృద్ధి పరుచుకొనుటయే మన సంకల్పం అని చెప్పారు. భారత దేశం స్వయంగా అణుబాంబులు తయారు చేసుకొనటం కంటే అణ్వాయుధ నిరసన మంతనాలను బలపర్చటం ద్వారా ప్రపంచ శాంతికి ఎక్కువ దోహదం కలిగించింది అవుతుందని భారత ప్రభుత్వం అభిప్రాయపడుతున్నట్లు ఆయన ఉద్ఘాటించారు.

చైనా జరిపిన మూడవ అణ్వస్త్ర పరీక్ష ప్రపంచ శాంతికే ప్రమాదకరమని ఆయన అన్నారు. ప్రపంచ ప్రజల ఆరోగ్యానికి ఆ పరీక్ష అపకారమనీ, మానవాళి శ్రేయస్సుకు విరుద్ధమనీ ఆయన చెప్పారు.

అణ్వస్త్రవ్యాప్తి నిరోధ సూత్రానికి కట్టుబడి ఉన్నందువల్ల అణ్వస్త్రేతర రాజ్యాల శ్రేయస్సు దెబ్బ తినదని, ప్రధాన అణ్వస్త్ర రాజ్యాలయిన అమెరికా రష్యాలు పోటీ యివ్వటం ఎక్కువేలా అణ్వస్త్ర వ్యాప్తి నిరోధానికి పోటీ అన్న భారత్ విధానాన్ని శ్రీ స్వరణ్ సింగ్ పునరుద్ఘాటించారు.

ఎట్టి పరిస్థితులలోను భారత్ అణు బాంబు తయారు చెయ్యదని ప్రభుత్వం ప్రకటించగలదా అని ఒక సభ్యుడు ప్రశ్నించగా విదేశవ్యవహారాలమంత్రి జవాబు చెప్పలేదు.

ఆహార మండలాలపై త్వరలో నిర్ణయం

లోక్‌సభలో సుబ్రహ్మణ్యం హామీ

న్యూఢిల్లీ, మే 10: ఆహారధాన్యాల విధాన సంఘం తన నివేదికను సమర్పించినవెంటనే ఆహారమండలాల విషయమై ఒక నిర్ణయం చేయగలమని, కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు లోక్‌సభలో చెప్పారు.

'సాధ్యమైనంత త్వరలో' నివేదికనమర్పించవలసిందని సంఘాన్ని కోరటం జరిగిందని ఆయన అన్నారు.

శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రి తదితరులు అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నలో, ఆహార మండలాలరద్దు చేయాలని తిరిగి సభ్యులు పోడుపక్షాలకోరారు. పప్పుల రవాణాపై రాజస్థాన్ ప్రభుత్వం విధించిన నిర్బంధాలకు వ్యతిరేకంగారాజస్థాన్ హైకోర్టు చేసిన వ్యాఖ్యలను [redacted] లో మంత్రి 'ఫలులైన్నార్థనీ స్వతంత్రపక్షం' నాయకుడు శ్రీ ఎన్. జి. రంగా అనటంతో ఆయనకు మంత్రికి వాగ్యుద్ధం జరిగింది.

పెద్దదేశాల నిరసన

అణ్వస్త్రాల బెదిరింపునుంచి రక్షణ కల్పించగలమని జాన్సన్ ప్రభుత్వం పునరుద్ఘాటన

వాషింగ్టన్, మే 10 : అణ్వస్త్రాల బెదిరింపులనుంచి రక్షణ అవసరమున్న దేశాలకు అమెరికా మద్దతు నివ్వగలదని చైనా మూడవ అణ్వస్త్ర ప్రయోగాన్ని పురస్కరించుకొని అమెరికా నిన్న మళ్లా హామీ ఇచ్చింది.

అమెరికా విదేశాంగశాఖ నిన్న ఒక ప్రకటన చేస్తూ, వాతావరణంలో అణ్వస్త్రాలపరీక్షల వల్ల కలిగే దుష్ప్రభావానికి గురిఅయే ప్రపంచ ప్రజలు, అణ్వస్త్ర పాక్షిక నిషేధ ఒప్పందానికి కట్టుబడిన ప్రజలను చైనీయులు లెక్కచేయనందుకు విచారం వ్యక్తం చేసింది.

అణ్వస్త్రాలు కోరనిదేశాలు, తమకు మద్దతు అవసరమైనపుడు అమెరికా సహాయం చేయగలదన్న హామీని విదేశాంగశాఖ పునరుద్ఘాటించింది. 1964 లో చైనా మొదటిసారి అణ్వస్త్రాన్ని ప్రయోగించినపుడు అధ్యక్షుడు జాన్సన్ ఈ హామీ ఇచ్చారు.

చైనా కొన్ని సంవత్సరాలనుంచి చైనా వెలువలకు బాంబులను ప్రయోగించడాలన్నవి విశ్వాసం వాషింగ్టన్‌లో నెలకొని వున్నది. అయితే చైనా వాతావరణంలో మూడవ అణ్వస్త్రాన్ని ప్రయోగించనదని నిర్ణయించుకొనడంతో బ్రిటన్‌కు ఆశాభంగం కలిగింది. బ్రిటన్, అమెరికా, రష్యా, మరికొన్ని ఇతర దేశాలు 1963 మాస్కో అణ్వస్త్ర నిషేధ ఒప్పందానికి కట్టుబడి వున్నవి.

చైనా మూడవ అణ్వస్త్ర ప్రయోగంపై జపాన్ విదేశాంగశాఖ నుంచి వెంటనే అధికార ప్రకటన ఏదీ వెలువడలేదు. కాని, అన్ని ఇతర దేశాల విషయంలోవలెనే, ఈ అణ్వస్త్రపరీక్ష వల్ల కూడా జపాన్ నిరసన తెలపడం తథ్యమని భావించబడుతున్నది.

జెనీవాలో 17 రాజ్యాల నిరాయుధీకరణ సభ ప్రతినిధులు చైనా అణ్వస్త్ర ప్రయోగానికి నిరసన తెలిపారు.

భారత్ కూడా రేపు పార్లమెంటులో దీనికి తీవ్రంగా నిరసన తెలుపవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

భారత ప్రతినిధి ఒకరు నిన్నరాత్రి మాట్లాడుతూ, ఇది చైనా అణ్వస్త్ర స్వేచ్ఛతో కలిగిన పెద్ద పరిణామం అని అన్నారు. అణ్వస్త్రాలుకల దేశాలు అణ్వస్త్రాల వ్యాప్తిని నిరోధించాలని, అణ్వస్త్ర దేశాలు నిరాయుధీకరణ చర్చలద్వారా అణ్వస్త్రవ్యాప్తి నిరోధానికి ఒప్పందం కుదుర్చుకోవలసి వున్నదని తాము చేసిన హెచ్చరికల ప్రాముఖ్యాన్ని ఇది ధృవపరుస్తున్నదని ఆయన అన్నారు.

బ్రిటన్ ప్రకటన

లండన్, మే 10 : వాతావరణాన్ని కలుషితం చేస్తూ, మరొక అణ్వస్త్ర ప్రయోగానికి చైనా నిర్ణయించుకోవడం ఆశాభంగం కలిగించినట్లు బ్రిటిష్ విదేశాంగశాఖ నిన్న రాత్రి ఒక అధికార ప్రకటనలో పేర్కొన్నది

చైనా అణ్వస్త్ర ప్రయోగం

రాజ్యసభలో ఆందోళన

న్యూఢిల్లీ, మే 10—చైనా ఉదజని బాంబు ప్రయోగించడం వల్ల నేడు రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు కూడా ఆందోళనవెలిబుచ్చారు. తాము ఈ విషయంపై సావధాన తీర్మానాలను ప్రవేశ పెట్టినట్టు వారు తెలిపారు.

ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన వెంటనే శ్రీ ముల్కా గోవిందరెడ్డి (పి.ఎస్.పి.) లేచి మాట్లాడుతూ, భారత సరిహద్దులలో ఒకవైపు చైనా, మరొకవైపు పాకిస్తాన్‌లు దురాక్రమణ పూరితమైన సైనిక సన్నాహాలు కల్గిస్తున్న విషయంపై తాను మూడురోజుల క్రితం సావధాన తీర్మానాన్ని ప్రవేశ పెట్టానని, చైనా ఇప్పుడు ఉదజని బాంబు ప్రయోగించినదని చెప్పారు.

తాష్కెంట్ ఒప్పందం

పాకిస్తాన్ వ్యతిరేకత

విదేశాలు సచ్చుజెప్పు చూస్తున్నట్లు విదేశాంగమంత్రి స్వరణ్ సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 10 : తాష్కెంట్ ఒప్పందాన్ని పాకిస్తాన్ నక్రమంగా అమలు చేసేలా చూసే నదుద్దేశంతో యీ విషయంపై శ్రద్ధాసక్తులు ఉన్న కొన్ని దేశాలు పాకిస్తాన్‌తో సంప్రదిస్తున్నట్లు అనుకోడానికి అవకాశాలున్నాయని విదేశాంగ మంత్రి స్వరణ్ సింగ్ నేడు రాజ్య సభలో చెప్పారు.

భారతదేశం తాష్కెంట్ ఒప్పందం—పాకిస్తాన్ వైఖరి మార్పుకు సంబంధించిన విషయాలపై సమగ్రమైన పైత్రి గల దేశాలు అప్పుడప్పుడు తెలియజేస్తూనే ఉన్నదని, విదేశాంగ మంత్రి ప్రతిపక్షాలు అర్జున్ అరోరా, మహావీర్‌లకు ఎప్పుడప్పుడు జవాబు చెప్పారు.

ఆయన యింకా యిలా చెప్పారు. న్యూయార్క్‌లో ఉన్న పని దివుత్య కార్యాలయం

తెంద్రానికి 1 30 లక్షల టన్నుల బియ్యం సప్లయి

ఏ. సి ప్రకటన

మద్రాసు, మే 10: 1965 నవంబర్ నుంచి 1966 నవంబర్ ఎండ్ వరకూ, కేంద్రానికి రెండు లక్షల టన్నుల బియ్యం మాత్రమే సప్లయి చేయగలమని ఆంధ్రప్రదేశ్ వాగ్దానం చేసిందనీ, ఇందులో లక్ష 30 వేల టన్నులు యిప్పటికే సప్లయి చేసివున్నదనీ, మిగతా బియ్యం ఈ నెలలోగాని వచ్చే నెల ప్రారంభంలోగాని సప్లయి చేయడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ ఆహారశాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడిక్కడ తెలియజేశారు.

కృష్ణా డెల్టా ప్రాంతంలో గత సంవత్సరం వాలుగు లక్షల ఎకరాలలో రెండవ పంట చేయగా ఈ ఏడాది 1.5 లక్షల ఎకరాలలో మాత్రమే చేయటం జరిగిందని ఆయన తెప్పారు. గత యేడాది సంవత్సరాలలోను కృష్ణా, గోదావరి డెల్టాలలో [illegible] ఎక్కువ వీళ్ళెప్పుడూ చూడలేదు. అన్నారు.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, మే 10 విజయవాడలో నేటి అత్యధిక ఉష్ణోగ్రత 115.5 ఫారెన్‌హైట్ డిగ్రీలు వున్నది.

విజయవాడ కృష్ణలంకలో ఘోర అగ్నిప్రమాదం

400 గృహాలు పరశురామప్రీతి

విజయవాడ, మే 10 :

విజయవాడ కృష్ణలంకలోని భ్రమరాంబపురం, డ్రైవర్ పేటలలో నేటి మధ్యాహ్నం అగ్నిప్రమాదం సంభవించి దాదాపు 400 ఇళ్లు పరశురామప్రీతి అయినవి.

మధ్యాహ్నం 3 గంటలకు భ్రమరాంబపురంలో, కృష్ణా గట్టుకుచేరివున్న ఒక పూరింటి నిప్పు అంటుకొని, మంటలు డ్రైవర్ పేటకు వ్యాపించాయి. డ్రయివరుపేటలో పెంకటేల్లు, దాబాలు, ఒకమేడ, పూరిళ్లు అగ్నికి ఆహుతిఅయ్యాయి. ఆపేటనేమంటలు భ్రమరాంబపురానికి వ్యాపించి అక్కడ దాదాపు పూరిళ్లు దగ్ధమైనవి.

ప్రమాద కారణం తెలియలేదు. నిప్పులు పరుగుతున్న వేడలో, ఈ ప్రాంత వాసులు అగ్ని ప్రమాదం సంభవించగానే దద్దరిల్లిపోయారు. దాదాపు 250 కుటుంబాలవారు నిరాశ్రయులైనారు. భ్రమరాంబపురంలో దాదాపు ఎక్కువ కార్మిక వర్గం నివసిస్తున్నారు. ఇళ్లలో సామాను దక్కించుకోడానికి చేసిన ప్రయత్నాలు నిష్ఫలమయ్యాయి. చెక్కు మంది సామాన్లు తెచ్చుకోలేకపోయారు. అనేకమైన సామాన్లు, సైకిళ్లు నరలరామప్రీతి అయినవి. కోళ్లు, కుక్కలు బాలు కనిపిస్తున్నాయి. స్త్రీలు పిల్లలను వంకపెట్టుకొని నేతికందినసామాన్లతో బయటపడ్డారు. ఈ అగ్నిప్రమాదం సంభవించగానే ప్రజానీకం భీతావహం చెందారు. మొత్తం కృష్ణలంకవాసులంతా తమ సామాన్లు కాల్వ గట్లకు, సురక్షిత ప్రాంతాలకు తరలించారు. లారీలు, రిక్షాలలో సామాన్లు వేసుకొని దూర ప్రాంతాలకు చేరుకుంటున్నారు.

స్త్రీలు, పిల్లలు పోకారాలతో ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది. భ్రమరాంబపురం, డ్రయివరుపేటలలో అగ్నికి ఆహుతి అయిన ప్రదేశం శ్మశానంగా మారింది.

అగ్నిమాపకదళం సకాలంలో వచ్చినా నీటి సరఫరా లోటు కనిపిస్తున్నది. వర్షాకాలంలో వరదకు, వేసవిలో అగ్నిప్రమాదాలకు నిరంతరంగా గురికావలసి వస్తుందని ప్రజలు అనేదవ చెందుతున్నారు.

ఈ ప్రాంతవాసులు సామాన్ల తోపాటు, [illegible] కర్రెస్, రోట్లు, నగలకూడ [illegible] అయినట్లు కొంతమంది తెప్పారు.

ప్రచండమైన మంటలు ఒకవైపు, నిప్పులు చెరగే ఎండ ఒకవైపు, మంటలను అదుపులో పెట్టడానికి తీవ్ర అంతరాయాన్ని కలుగజేసింది.

1964 లో కృష్ణలంక దాదాపు అగ్నిప్రమాదానికి ఆహుతి అయింది. దాదాపు అక్కడ ఇళ్లు పునర్నిర్మించారు. 1964 తర్వాత, యువాళ మళ్లీ పెద్ద ప్రమాదం సంభవించినట్టు చెపుతున్నారు. అగ్నిప్రమాదం వల్ల సంభవించిన ఆస్తి నష్టం ఇంకా అంచనా వేయలేదు.

కామయ్యతోపులో 13 పాకలు పరశురామప్రీతి

విజయవాడ, మే:10 ఇక్కడికి 4 మైళ్లలో వున్న కామయ్యతోపులో నిన్నరాత్రి 7 గంటల సమయంలో 13 గుండ్లు పరశురామప్రీతి అయినాయి. అగ్నిమాపకదళం వారు వెంటనే అదుపులో పెట్టారు.

విజయ

సువాసననూ, తాజాదనాన్ని పూర్తిగా కొని పెట్టుటకు, మీ సంతృప్తి కొరకు మీలైన సిగ్నేచరూ పొగాకులు నిపుణతతో యంత్రములందుదిదినవి.

చిట్టచివరి వరకూ మంచిది!



గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-నగర్.
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద జాతీయ సంస్థ.

దేవరాజుఘట్టు పంచాయితీ
వేలము నోటీసు

కర్నూలు జిల్లా, మార్కాపురము తాలూకా, దేవరాజు ఘట్టుగ్రామం పంచాయితీకి చెందిన సర్వే నెం 386/1 రు. చెర్లపోల్లు పొరంపోకులోని సుమారు 250 తుమ్మ చెట్లను 16—5—66 తేదీ సాయంత్రం 4 గంటలకుదేవరాజు ఘట్టుగ్రామంలో, గ్రామ పంచాయితీ వారిచే, బహిరంగముగా వేలము వేయబడును. సదరు వేలము పాటపడువారు వేలమునకు ముందుగా రు. 100—00 డిపాజిట్ చేయవలయును. వేలము పూర్తియైన తరువాత వేలము పాడిన మొత్తములో 4 వ వంతు ధరావత్తు చెల్లించవలయును వేలము తేదీ మొదలు వారము రోజులు లోపల 4 వ వంతు ధరావత్తుపోను మిగతా మొత్తము చెల్లించి తుమ్మచెట్లను స్వాధీనము చేసుకొన వచ్చును,

దండా వెంకటనారాయణ రెడ్డి,
తే. 8—5—66 ప్రెసిడెంట్.

ప్రకటన

యెల్లరకు ఇందుమూలముగా తెలియ జేయునది యేమనగా నా క్లయింటు తండ్రి ప్రస్తుతము ఒంగోలు కాపురస్తుడు వాకా పుల్లారెడ్డి కుమార్తె వెంగారెడ్డి ఇప్పటికి మూడు సంవత్సరములనుండి నా క్లయింటును అతను తల్లిని వదలిపెట్టి అన్యగ్రామములో తిరుగుచు నా క్లయింటుమగనీ అతని తల్లిని గానీపోషించుటలేదు. మీదు మిక్కిలి నా క్లయింటుకు యెట్టి ఆస్తిన్నీ లేకుండా చేయుటకు వాక్లయింటు తల్లికి మనవరి రాకుండ జేయుటకు ఆస్తిని అన్యాక్రాంతము చేయుటకున్నూ లేవనాని బాకీలు సృష్టించుటకున్నూ ప్రయత్నము చేయుచున్నాడు. అట్టి బాకీలుగానీ అన్యాక్రాంతములుగానీ నా క్లయింటును బద్ధకరమని ఇందుమూలముగా యెల్లరకు తెలియ కీయదమైనది.

వాకా రామిరెడ్డి మైనరైనందున
గార్డియన్ తల్లి సీతమ్మకుగాను
ఎం. పాండురంగారావు,
అడ్వొకేట్.

ప్రిమియర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

[illegible] ఆస్తి : స్టీల్ స్ట్రీట్ హౌస్, [illegible] రోడ్, బొంబాయి—1 [illegible] మద్రాస్

అండమాన్స్,

[illegible] వారి ప్రయోగకుంతో పోర్టబ్లియర్ [illegible] 11—5—66 తేదీన సా. 6 గంటలకు [illegible] వారు రేవుచేరిన వెంటనే ప్రయాణీకులను వారుండు దింపుటకు యేర్పాట్లు చేయబడును.

ఈ వారాలో అండమాన్స్ వెళ్లగోరు ప్రయాణీకులు వారి మద్రాస్ చేరువది మొదలు టిక్కెట్లు యివ్వబడును. వివరములకు:—
ఏజెంట్లు
జి. వి. ఎస్. సేక్ మహమ్మద్ రవుదర్ & కో.,
41, లింగినెట్టి వీధి, మద్రాసు—1.
టెలి: 22761 తంతి: 'SHIPINDIA'

ఆంధ్రప్రదేశ్
స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు
వేలము నోటీసు

APD 1007 "చెవ్రొలెట్ లారీ" బండి ఉన్నది ఉన్నట్లే ఉన్నచోటనే అను పద్ధతి మీద కడప పవర్‌హౌస్‌వద్ద 31—5—66 తేదీ ఉ. 10 గంటలకు బహిరంగ వేలములో విక్రయింపబడును.

పాటలో పాల్గొనదలచినవారు, స్పెసిఫికేషన్ కాపీలను యీ క్రింది సంతకముదారు ఆఫీసు నుండి సెట్టు ఒకటికి 0—25 పైసలు నగదుగానాగని లేక మనియార్డర్ ద్వారానాగని చెల్లించి ఆఫీసు పనిదినము లన్నింటిలో ఉ. 10—30 నుండి సా. 3—00 గంటల లోగా యేనాడైనను పొందవచ్చును.

కడప పవర్‌హౌస్‌వద్ద ఈ బండిని తనిఖీ చేసికొనవచ్చును. బి. డి. శంకర్,
డివిజనల్ ఎలెక్ట్రికల్ ఇంజనీరు,
5—5—66. ఆపరేషన్, కడప.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పశుగ్రాసముల కొండురు నోటీసు

గుంటూరునకు సమీపములోనున్న G.O.O గవర్నమెంటు లైవ్‌స్టాక్ ఫారం G.O.O ఫారంపోస్టు, గుంటూరునకు 1—5—66నుండి 31—10—66 సంవత్సరమునకు కావలసిన పశుగ్రాసములు సప్లయి చేయుటకు కొండర్లు కోరబడుచున్నవి. కనుక సప్లయి చేయదలచిన వారు 20—5—66తేదీ శుక్రవారం 3—00 గంటలవరకు దాఖలు చేయవచ్చును. కొండర్లు షరతులు పశుగ్రాసముల వివరములు రెండు కొండరు ఫారములు కలిసిన సెట్టు 1 కి రు. 5—10 (వడ్డీ రూపాయల నరి నయా పైసలు) G.O.O గవర్నమెంటు పశువుల ఫారం సూపరింటెండెంటుగారి ఆఫీసులో చెల్లించిపొందవచ్చును.

కొండర్లు పెట్టదలచినవారు ఒకటి కంటే ఎక్కువ గ్రామములు అమ్ముటకు లైసెన్సు పొందిన వారుగా వుండవలయును. కొండరు ఫారము లను ప్రభుత్వపరు తీసుకొనుటకు వీలులేదు.

Superintendent.
Govt. Live Stock Farm.
Lamfarm (P.O.) Guntur.

క్రీడారంగం:

డేవిస్‌కప్ 'బి' ఫైనల్స్‌లో సింహళంపై భారత్ విజయం

టోటవెంద్రం, మే 10 : తూర్పుమండలం జోన్‌కప్ 'బి' గ్రూపు ఫైనల్స్‌లో భారత్ నిన్న సింహళంపై సులువిజయాన్ని సాధించింది.

మొత్తం అయిదు మ్యాచ్‌లలోను భారతీయులు గెలుపొందింది.

నిన్న జరిగిన రివర్స్ సింగిల్స్ పోటీలో భారతీయ ఆటగాడు రామి వెంకటేశన్, సింహళ ఆటగాడు జి. ఎస్. పెరేరాను 6—1,4—6, 6—1, 6—3 గేములతో వోడించాడు. వీరిరువురి ఆట మొత్తం నూరు నిముషాల సేపు జరిగింది.

సింహళానికిచెందిన మరొక ఆటగాడు పి. ఎస్. కుమారాను, భారతీయ ఆటగాడు ఎస్. పి. మిశ్రా, 6—4, 6—3, 6—3 గేములతో 72 నిముషాలలో వోడించాడు.

డేవిస్‌కప్ పోటీలో భారత్, సింహళాన్ని పూర్తిగా వోడించడం ఇది నాల్గవసారి. 1956 లో కొలంబోలోను, 1964 లో హైదరాబాద్‌లోను, 1965 లో కొలంబోలోను జరిగిన పోటీలో సింహళం జట్టు వోడిపోయాయి.

మే 21 న కే. కూపర్ల ముష్టియుద్ధం

లండన్, మే 10 : ప్రపంచ హెవీవెయిట్ బాక్సింగ్ ఛాంపియన్ కాషియస్‌క్లేకు, బ్రిటిష్ ఛాంపియన్ హెన్రీ కూపర్‌కు మధ్య రేపు 21 వ తేదీన ఇక్కడ బాక్సింగ్‌పోటీ జరుగనున్నది.

ఈ పోటీలో పాల్గొనేందుకు కాషియస్‌క్లే గతరాత్రి విమానంలో నిన్న ఉదయం ఇక్కడకు వచ్చాడు.

ఫుట్‌బాల్ పోటీలో గాయపడిన భారతీయ ఆటగాండ్రు

మనిలా, మే 10 : ఇక్కడ జరుగుతున్న ఆసియా యువజన ఫుట్‌బాల్ పోటీలో గాయపడిన అయిదుగురు భారతీయ ఆటగాండ్రు కోలుకొన్నారు.

రేపు 11 వ తేదీన భారత్, దక్షిణకొరియా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
సవరణ నోటీసు

1966 మే 26 వ తేదీన జరుపబోవు ప్రభుత్వ మోటారుబండ్ల వేలముల షరతులు మరియు నిబంధనలు లోగడ ప్రచురితమైనవి వానికి బదులు యీ క్రింది సవరణలు గమనింపగోరడమైనది.

పై వేలములకుచెందిన కారులను ప్రభుత్వ ప్రతినిధులే, ఖైరతాబాద్, హైదరాబాద్ (ఎ.పి.)యందుగాక, వర్క్‌షెడ్స్ & స్టోర్సు, మింట్ కాంపౌండ్, సైఫాబాద్, హైదరాబాద్ ఆవరణములో వేలము వేయబడును.

జనరల్ సూపరింటెండెంటు.

కావలెను

యస్.బి.యస్. వారియంటల్ గరల్స్‌మిడిల్ స్కూలులో పనిచేయుటకు, ఈ దిగువనుదహరించిన స్త్రీ టీచర్లు కావలెను. 1.సంస్కృత పండిట్ (శిరోమణి లేక విద్వాన్) 2. తెలుగు పండిట్ (భాష ప్రవీణ) 3.హిజకల్‌ఎడ్యుకేషన్ టీచరు (పి.ఇ.టి. ట్రయినింగ్) 4. మ్యూజిక్ టీచరు (హైయ్యర్ టి.టి.సి.) దరఖాస్తులు తేది 20—5—66 లోగా, కరస్పాండెంటు, యస్.బి. యస్. వారియంటల్ గరల్స్‌మిడిల్ స్కూలు, తణుకు వారికి సంపుచు, ఒక కాపీని ఇన్‌స్పెక్టర్ ఆఫ్ వారియంటల్ స్కూల్సు, విజయవాడ—3, కి పంపవలెను. గవర్నమెంటు స్కేలు ఇవ్వబడును.

కరస్పాండెంటు.

చీరాల మునిసిపాలిటీ
కొండరు నోటీసు

1966—67 సంవత్సరమునకు యీ దిగువ నుదహరించిన సామాన్య సప్లయి చేయుటకు నిర్ణీతమైన ఫారములో సీల్డు కొండర్లు ది. 18—5—66 వ తేదీ సాయంకాలము 4 గంటలలోపల చీరాల మున్సిపల్ ఆఫీసులో సెక్రటరీగారిచేగాని వారి అనుమతి పొందినవారిచేగాని తీసికొనబడును. దరావత్తు సొమ్ము నగదు రూపములో చెల్లించ వలెను.

	ఎరువు సప్లయి చేయవలసిన సామానుల వివరములు	చెల్లించవలసిన సొమ్ము
		రు.
1.	సున్నము	50
2.	పెట్రోలు, డీజల్ ఆయిల్ మరియు మోటారు ఆయిల్సు	50
3.	పరనాయిలు	50
4.	చీపురు, తట్టలు	20
5.	బొగ్గులు, వంటచెరుకు	20
6.	వూడ్బుబండ్లకు రిపేరు	20
7.	వూడ్బుబండ్లకు, దున్నపోతులు డ్రైవర్లతోసహా సప్లయిచేయుటకు...7 (ఒక్కొక్క బండికి)	[illegible]
8.	ప్రింటింగ్ మరియు బైండింగ్	[illegible]
9.	ఆయుర్వేద వైద్యశాలకు కావలసిన మూలికలు.	20
10.	బండ్ల నెంబరుప్లేట్లు.	20
11.	కొబ్బరిమానై సప్లయి చేయుట	100
12.	స్వేషనరీ సామానులు.	100

చీరాల, (సం) కె. సుందరా రెడ్డి
2—5—66. వైస్ చైర్మన్ & ఇన్‌చార్జ్ ఆఫీసర్.

నోబుల్ కళాశాల పునరుద్ధరణకు కళాకారుల కృషి

మంత్రి శ్రీ బలరామరెడ్డి ప్రశంస

(స్వకీయ విలేఖరి)

బందరు, మే 9 : "రాష్ట్రంలో ఈనాడు విద్యాభివృద్ధికి ప్రభుత్వంఎంతో కృషిచేస్తున్నది. మన రాష్ట్రంలో 39 వేల ప్రాథమిక, 1690 మాధ్యమిక, 1700 ఉన్నత పాఠశాలలు, 105 కళాశాలలు రు. 32 కోట్ల ఖర్చుతో నిర్వహించబడుతున్నవి. అదేరాష్ట్రంలో 5 వ వంతు ఖర్చు చేస్తున్నాము. నిర్బంధ విద్యావిధానంవల్ల 16 లక్షల ప్రాథమిక విద్యార్థులు ప్రవేశపెట్టబడినా, 3నర లక్షలకు సింపటం తరగతులుకులేదు. స్కూల్‌ఫైనలుకు 70 వేలకు ఈ సంఖ్య పడిపోతున్నది" అని మంత్రి బలరామరెడ్డి అన్నారు.

"యూనివర్సిటీస్థాయిలో 70 వేల మందికి మాత్రమే విద్యాభోధన జరుగుతున్నది. ఈ పని అంతా ప్రభుత్వంతోపాటు ప్రైవేటు సంస్థలతోద్వారా కూడా ఉన్నప్పుడు మరింత అభివృద్ధి జరుగుతుంది."

"పూర్వం మిషనరీలు మనదేశంలో విద్యా బోధనకు ఎంతో సేవచేశారు."

"విద్యలో మొత్తం భారతదేశంలో మన రాష్ట్రం ఒక్కటే జయప్రదంగా శ్రీ బ్రహ్మానందరెడ్డి నాయకత్వంలో జరిగింది."

"నేడు నోబుల్ కళాశాల పునరుద్ధరణకు చేస్తున్నకృషి ప్రశంసనీయం. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈ కళాకారులను అభినందిస్తున్నాను" మంత్రి శ్రీ బలరామరెడ్డి చెప్పారు.

బందరు నోబుల్ కళాశాల పునరుద్ధరణకు ప్రముఖ సినీమాతారాగణం ప్రదర్శనల ద్వారా విరాళాలను మొదటి ప్రదర్శనం నోబుల్ హైస్కూల్ ఆవరణలో ఏర్పాటైన ప్రత్యేకమండపంపై ప్రదర్శించారు.

30 వేలకుపైబడే ప్రేక్షకులు ఈ ప్రదర్శనాలను తిలకించారు.

వివిధ తరగతులకు విడివిడిగా ట్రోఫీలు ఏర్పాటు, కట్టుదిట్టంగా పోలీసు బందోబస్తుతో గల్లంతులు జరక్కుండా చక్కటి ఏర్పాటు చేయబడ్డాయి.

'తెలామజ్జా', 'సెనిటిప్రేమ', 'అంతా ప్రేమమయం' అనే నాటకప్రదర్శనలతో పాటు శ్రీ ఘంటసాల మ్యూజిక్, రమణారెడ్డి మ్యూజిక్ వగైరా ప్రదర్శనలు యివ్వబడినాయి.

ప్రారంభంలో శ్రీ కీలం సెట్టి శ్రీధరం స్వాగతం చెప్పారు.

నటీనటులను శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ప్రేక్షకులకు పరిచయం చేశారు.

మంత్రి శ్రీ బలరామరెడ్డి అధ్యక్షత వహించారు.

ఛీఫ్ ఆనందరావు "కళాశాల 1938 లో మూయబడింది. 70 ఏండ్లు భారతదేశ మంతటా పేరుపొందింది. ఈనాటికి పునరుద్ధరణకు 1965 (30 ఏళ్లు తరువాత)లో తీర్మానించి ఆనాటినుండి కృషిజరుగుతున్నది. ఈ ప్రయత్నాల్లో దైవం అనుకూలంగా వున్నందున ప్రముఖులు, సినీనటీనటులు ముందుకువచ్చి తమ సహాయాన్ని యిచ్చి సంతోషం కృతజ్ఞత చెపుతున్నాను. హైదరాబాదులో పోలీసు డి.జి. జి. గావుస్క యల్. జె. విక్టరు" పునరుద్ధరణకు చేస్తున్న కృషి ప్రశంసనీయం." అన్నారు.

శ్రీ శ్రీధరం కళాకారులకు స్వాగతపత్రం సమర్పించారు.

పూర్వవిద్యార్థి సంఘం తరపున శ్రీ పి. వి. నారాయణరాజు కళాకారులకు సన్మానపత్రం చదివి అందచేశారు. అనేక సంస్థలవారు కూడా సన్మానపత్రాలు సమర్పించారు.

దాతలపేర్లు శ్రీ బిందు మాధవరావు సభవారికి వివరించారు.

నోబుల్ కళాశాల పునరుద్ధరణకు విరాళమిచ్చిన దాతలు : సర్వశ్రీ టి. ఆర్. చౌదరి రు. 5000, బందరు రైసుమిల్లర్ల సంఘం రు. 1500, జెన్ మెమోరియల్ తరపున యస్. టి. జ్ఞానప్రకాశం, నామాల సామ్యూల్ మెమోరియల్, యస్. టి. జి. వరదాచారి, బి. జే. రత్నం (సెంట్ మేరీస్ స్కూల్) వారు 1116 రూ. వంతున, డా. వెరియస్ 1000 రూ, మరికొందరు కలిసి యిచ్చిన మొత్తం రు. 2140 లు, అని సమావేశంలో శ్రీ బిందు మాధవరావు వెల్లడించారు.

కళాకారులపక్షాన శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ప్రసంగిస్తూ, "నేడు మన దేశంలో విద్యాలయాల అవసరమని మా అభిప్రాయం. ఈ కళాశాల పునరుద్ధరణకు సినికళాకారులకు క్రమప్రాప్తమైనా, స్వల్పవ్యవధిలో ప్రదర్శనా లిచ్చేందుకు అంగీకరించాం— అంతేకాదు దేశం, ప్రజల అవసరాలకు కూడా అవసరమైన పనులు మొదలంజ వేయమని హోమా కళాకారులందరి తరపున యిస్తూ, కృతజ్ఞత తెలియజేశారు."

ప్రధానోపాధ్యాయులు శ్రీ సి.హెచ్. జింద్రం ధన్యవాదాలు సమర్పించారు.

మా పాయినోట్ల దండల

బందరు, మే 9 : ఆంధ్ర శ్రీ బలరామ

సైగాన్ వీధులలో అమెరికన్ల కాల్పులు

అయిదుగురి దుర్మరణం: 27 మందికి గాయాలు

సైగాన్, మే 10 : సైగాన్ నగరం మధ్యలో నేటి ఉదయం చిన్న నాటుబాంబు పేలడంతో = అమెరికన్ సైనికులు కిలవరపడిపోయి ఆటో మాటిక్ ఆయుధాలతో యిష్టంవచ్చినట్లుగా కాల్పులు జరిపారు దానితో అయిదుగురు మరణించడం, 27 మంది గాయపడడం జరిగింది

వీరాంగాలు ఈ నేతి బాంబును ఒక సైకిలుకు అమర్చిపెట్టారు. అది ప్రేలడంతో ఒక అమెరికా జాలీయుడు, ఒక వీయత్నామీయుడు గాయపడ్డారు.

కాని అమెరికన్ సైనికులు మాత్రం ఆ ప్రాంతమంతా 45 నిముషాలసేపు కాల్పులు జరిపారు.

25 మంది స్త్రీకార్మికులు ప్రయాణం చేస్తున్న ఒక ట్రక్కుపై కూడా వారు కాల్పులు జరపడంతో ముగ్గురు మరణించారు. పలువురు గాయపడ్డారు. ట్రక్కునే వున్న ఆను పత్రిపైకి కూడా అమెరికన్లు అగ్నివర్షం కురిపించడంతో ఒక యువకుడు, ఒక రోగి ప్రాణాలను కోల్పోయారు.

రెండు వీట్‌కాంగ్ దళాలు ఒక పెద్ద హోటలు ముందువున్న కారులా వారిపై కాల్పులు జరిపారని అమెరికన్ జనరల్ రాబర్ట్ ఎల్. ఆష్వర్త్ ఒక దశలో అన్నారు. అయితే వివరణ జరపగా ఆ హోటలు ప్రాంతంలో బుల్లెట్లు తగిలిన జాడే లేదు తమ సైనిక బృందాలిట్‌కాంగ్ గెరిల్లాలను చూడలేదని జనరల్ ఆష్వర్త్ ఆ తర్వాత అన్నారు.

చేతి బాంబును పెట్టినవ్యక్తి కన్పించలేదు కాని అమెరికన్లు అనుమానంపై ఏడుగురు వియత్నామీయులను అరెస్టు చేశారు. ఈ ఏడుగురిని పట్టుకొనడంలో అమెరికన్లు పడుతున్న తన్నాన్ని ప్రదర్శించారని తుపాకీల మడమలతో వారిని చావమోదారని చూసిన వారు చెబుతున్నారు.

ఆందోళన పూరితులైన అమెరికన్ సైనికులు ట్రక్కునున్న భవనాలలోని కుటుంబాల వారిని బయటకు లాగుకొని వచ్చారు. ట్రక్కులో గాయపడిన స్త్రీలను గురించి ఒక గంటవరకూ ఎవరూ పట్టించుకొనలేదు. ఆ ట్రక్కులో బాంబు వుందని అందుచేత అక్కడకు ఎవరూ వెళ్లరాదని జనరల్ ఆష్వర్త్ ఆదేశించారు.

ఎర్రమలు సరఫరాకు ఇజ్రాయిల్ సంసిద్ధత

రాజకీయ కారణాలవల్ల భారత్ తిరస్కృతి: సుబ్రహ్మణ్యం వెల్లడి

న్యూఢిల్లీ, మే 10—భారత్‌కు ఎరువులు సప్లయి చేయగలమని ఇజ్రాయిల్ ప్రభుత్వం తెలియజేసిందనీ, అయితే రాజకీయ కారణాల వల్ల, భారత్ ఆ ఎరువులు స్వీకరించేందుకు ఆమోదం తెలపలేక పోయిందనీ, కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు లోక్‌సభలో చెప్పారు.

సమితి ప్రధాన కార్యదర్శి విజ్జాస్తిని పురస్కరించుకుని ఆహార ధాన్యాలు సరఫరా చేయటానికి ఇజ్రాయిల్ సంసిద్ధత తెలిపిందా అని, ఆ ధాన్యాలను తీసుకొనటానికి భారత్‌కు అభ్యంతరం కలిగించిందేమిటి అనీ శ్రీ హెచ్. వి. కామత్ అడగ్గా శ్రీ సుబ్రహ్మణ్యం జవాబిచ్చారు.

ఆహార ధాన్యాలు సరఫరా చేయగలమని ఇజ్రాయెల్ తెలియజేయలేదనీ, ఎరువులు అందజేయగలమని మాత్రమే తెలియజేయగా, రాజకీయ కారణాలవల్ల వాటిని స్వీకరించలేదనీ శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

హెచ్. వి. కామత్ : ప్రభుత్వ రాజకీయాల కారణంగా ప్రజలు ఆకలితో అలమటించాలా ?

కొత్త రైలుమార్గం

(1 వ పేజీ తరువాయి)

కలో చేర్చవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నచ్చ జెప్పింది.

దక్షిణ కేంద్ర రైల్వే మండలం అక్టోబర్ రెండవ తేదీకి ఏర్పడగలదని ముఖ్యమంత్రి తెలియజేశారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సిమెంటు సప్లయి ఏర్పాట్లు

మాచెర్ల సిమెంటు ఫ్యాక్టరీలో నిర్మించిన సమ్మె నిన్న ముగిసినదనీ, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇంకా యథాప్రకారం కొనసాగగలదని ముఖ్యమంత్రి చెప్పారు.

పాణ్యంలో ఉత్పత్తి అయ్యే సిమెంటుకు ఖర్చుడు శ్రీశైలంలో హెచ్చు అవసరం లేదుకనుక నాగార్జునసాగర్‌కే తరలించడానికి నిర్ణాట్లు జరిగాయనికూడా ఆయన అన్నారు.

కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ఈ 15న నాగార్జునసాగర్ వెళ్లినప్పుడు కాలువలలోకి నీరు వదిలే తేదీ నిర్ణయం కాగలదని ముఖ్యమంత్రి అన్నారు.

కృష్ణా—గోదావరి నదీజలాల కేటాయింపు విషయంలో అంధ్రుల హక్కుల గురించి, రాష్ట్రప్రభుత్వం గట్టిగా కేంద్ర ప్రభుత్వానికి నచ్చచెప్పగలదని, కేంద్ర ప్రభుత్వం అభిప్రాయం చేయటంలో శ్రీ ఫక్రుద్దీన్‌అహ్మదు మే 14వ ఇక్కడకు వచ్చినప్పుడు తెలియగలదని కూడా ఆయన అన్నారు.

రెడ్డిపాలెంలోప్రూమాల్ శ్రీ అక్కినేని నాగేశ్వరరావులకు యిక్కడి రైసుమిల్లర్ల సంఘం సమర్పించిన రూపాయిన్నర పూలదండలు రెండూ కళాశాలకు ఉపయోగించమని శ్రీ నాగేశ్వరరావు ఛీఫ్ శ్రీ ఆనందరావు సమ్యూల్‌కు అందజేశారు.

ముగ్గురు వ్యక్తుల సజీవ దహనం

రామాపురంలో దుర్ఘటన: రు. 2 లక్షల ఆస్తి నష్టం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 10 : కర్నూలు జిల్లాలోని రామాపురం గ్రామంలో, ఈ నెల 7వ తేదీ మధ్యాహ్నం 1—30 గంటలకు సంభవించిన అగ్ని ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మరణించారు. ఇందులో 65 సం ఎత్తరాల వృద్ధుడు, ఒక స్త్రీ కూడా ఉన్నారని రాజధానికి అందిన వార్తలు తెలుపుతున్నాయి. ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు.

లక్షా ఎనభైవేల రూపాయల ఆస్తికి నష్టం కలిగింది.

ఈ ప్రమాదంలో 117 కొట్టాలు, రెండు దాబాయిళ్లు దగ్ధమైనాయి. పది ఆవు దూడలు, ఒకదున్నపోతు, సజీవంగా దహనమైపోయాయి. ప్రమాదం జరిగిన సమయంలో సంధ్యాల ఫైర్ స్టేషన్‌లోని అగ్నిమాపక యంత్రాలు చెడిపోయినందున, యంత్రాలు రాత్రి 11 గంటలకు ప్రమాద స్థలం చేరగలిగాయి.

నిరాయుధీకరణ, ప్రపంచ శాంతిపట్ల చైనావిద్రోహం

పెకింగ్ అణ్వస్త్ర ప్రయోగంపల మరోసారి

ఋజువయినట్లు జెనీవాసభలో భారత్ విమర్శ

జెనీవా, మే 10:

చైనా నిన్న మూడవ అణుబాంబును ప్రయోగించి అణు ధాళిద్వారా శాంతి, నిరాయుధీకరణలపట్ల తన విద్రోహ వైఖరికి కొత్త నిదర్శనాన్ని చూపినదని భారత్ నేడు సీతిగా విమర్శించింది

భారత ముఖ్య ప్రతినిధి శ్రీ విష్ణు సి. త్రివేది నేడిక్కడ 17 రాజ్యాల నిరాయుధీకరణ సభలో మాట్లాడుతూ చైనా విస్ఫోటనవిధానం సైనికవిధానంకూడా ఈచర్యవలన విడితమవుతున్నట్టు పేర్కొన్నారు.

సమాజ వ్యతిరేకమైన తలబిరుసుతనంతో చైనావారు మళ్లీ మానవాళికి రానున్న తరాల ఆరోగ్యానికి ముప్పును అణ్వస్త్ర మారణ హోమాన్ని సంప్రాప్తింప చేస్తున్నారని శ్రీ త్రివేది విమర్శించారు.

1964లో చైనా మొదటిసారి అణ్వస్త్రాన్ని ప్రయోగించినప్పటినే అణ్వస్త్రాల వ్యాప్తిని నిరోధించవలసి అభిప్రాయం సర్వత్రా నెలకొన్నదని ఆయన చెప్పారు.

రు 20 లక్షల యంత్రాలు దగ్ధం

రాజమండ్రి పేపరు మిల్లులో దుర్ఘటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 10 : మే 8వ తేదీ మధ్యాహ్నం రాజమండ్రి కాగితం మిల్లులో సంభవించిన అగ్ని ప్రమాదం వల్ల 20 లక్షల రూపాయల విలువైన విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న యంత్రాలు నాశనమైనాయి.

ఈ దుర్ఘటన కేవలం ప్రమాద వశాత్తు సంభవించినదని, యిక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన అధికార వార్తలు తెలుపుతున్నాయి. నాలుగు సంవత్సరాల నుంచి ఈ యంత్రాలు ఎండలకు ఎండి, వానలకు తడుస్తూ పడి ఉన్నవని ఆ వార్తలు తెలియజేస్తున్నాయి.

పశువులపాకగా ఉపయోగ పడుతున్న ఒక షెడ్‌లో నిప్పుంటుకుని అక్కడ నుంచి ప్రక్కనే ఉన్న యంత్రాల షెడ్‌కు వుంటలు వ్యాపించాయి. యంత్రాలను దేవదారు చెక్కల పెట్టెల్లో పెట్టి ఉంచారు. టార్పాలిన్లు, జింక్ రేకులతో షెడ్ వేశారు.

ఇరవై లక్షల రూపాయిల విలువైన యంత్రాలు నాశనమైనవని మిల్లు చీఫ్ ఇంజనీర్ చెప్పారు. ప్రాణనష్టం జరిగినట్లేమీ తెలియరాలేదు.

మధ్యాహ్నం 1—30 గంటలకు నిప్పు రగులుకున్నది. సాయంత్రం ఆరు గంటలకు మంటలు అదుపులోనికి వచ్చాయి. అగ్నిమాపక దళానికి పోలీసులు సహాయపడ్డారు.

ఈ ప్రమాదంపై దర్యాప్తు జరుగుతున్నది.

కోహిమా, మే 10 : నాగా శాంతి సంఘం రద్దయినప్పటంలో ఇప్పుడు పరిస్థితులు మీమటే అన్న విషయంపై విద్రోహ నాగా ప్రభుత్వం నాయకులు కూడా చర్చలు జరుపుతున్నారని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది.

పోర్చుగల్ నుంచి పాక్‌కు ఆయుధాలు

అవకాశం ఉందని రాజ్యసభలో దినేష్‌సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, మే 10—ఆయుధాల కొనుగోలుకుగాను పాకిస్తాన్‌కు పదికోట్ల డాలర్ల ఋణంగా ఇవ్వలేదని, నిధీ లభించేయా ప్రసక్తి తెలియజేసిందని, విదేశ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ దినేష్ సింగ్ నేడు రాజ్యసభలో చెప్పారు.

ఆయుధాల కొనుగోలు పాకిస్తాన్‌కు సహాయ పడటం భారత్ పై అప్రత్యక్ష చర్యగా భావించగలమని చెప్పడానికి వీలు స్పష్టం చేసినట్లు జరిగిందని అలవుడ అన్నారు.

శ్రీ చిత్తబసు (హిందూ జనసంఘం), పాకిస్తాన్‌కు పోర్చుగల్ ఆయుధాలు సమకూర్చుతూ ఉండి ఉండవచ్చునని శ్రీ దినేష్ సింగ్ చెప్పారు.

నాటో పెంటో ఒప్పందాల క్రింద ఇవ్వబడిన ఆయుధాలను తమ అనుమతి లేకుండా అమ్మటం గాని, ఇతర దేశాలకు ఇవ్వటంగాని జరగ దని నిబంధన ఉన్నదని అమెరికా భారత్‌కు స్పష్టం చేసిందనీ, అందువల్ల ఆవిధంగా అభించిన ఆయుధాలను ఇరాన్, పాకిస్తాన్‌కు ఇవ్వగల అవకాశం లేదనీ ఆయన అన్నారు.

భారత్ పాకిస్తాన్ దేశాల ఆయుధాల కొనుగోలుపై తాత్కాలిక ఆంక్షలు విధించటం ఎట్టి నిషేధమూ విధించలేదని సహాయమంత్రి చెప్పారు.

సరిహద్దులకు కొద్ది దూరంలో పాక్ సైన్య

న్యూఢిల్లీ, మే 10—కాశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్‌లపట్ల అంతర్జాతీయ సరిహద్దులకు కొద్ది మైళ్ల పాకిస్తాన్ వైపుగా పాక్ సాయుధ దళాలు ఇంకా నిలిచే వున్నవనీ, జమ్మూ—కాశ్మీర్‌లోని పూంచ్ ప్రదేశం వైపుకు కొద్ది దూరంలో కూడా పాక్ దళాలు ఉన్నవనీ రక్షణ మంత్రి శ్రీ చవాన్ నేడు రాజ్యసభలో శ్రీ టి. కె. మహంతి ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

శ్రీ జైరామ్‌దాస్ దౌలత్‌రామ్ ప్రశ్నకు సమాధానమిస్తూ, పాకిస్తాన్ దళాలు 1965 ఆగస్టు 5 నాటి స్థానాలకు ఉపసంహరించుకున్నవని ఆయన అన్నారు.

** మార్కెట్ ధరలు **

హైదరాబాదు

హైదరాబాద్, మే 10: కె. ఆయుర్వేదిక్ లండ్ కంపెనీ, ఉస్మాన్‌గంజి హైదరాబాద్.

1. పల్లి బొగ్గులు	—
2. నల్ల బొగ్గులు	—
3. పల్లి బొగ్గులు	—
4. పసుపు	110—125
5. కందులు	88—95
6. ఎర్రకందులు (పప్పువి)	75—80
7. పెసలు	95—98
8. మినుములు	85—96
9. అంపలు	
10. ఆవాలు	123—126
11. ఉలవలు	65—68
12. బెల్లము	48—60
13. పంచి	360—390
14. చింతపండు	110—165
15. ఉల్లిగడ్డ	14—23.50
16. గోధుమలు	135—150
17. ఎర్ర గోధుమలు	120—122
18. మక్క గోధుమలు	120—125
19 కూనమిలు	126—128
20. నువ్వులు	215—225
21. ఇలాకి పలుకు చిన్నది.	170—180
22. ఇలాకిపలుకు పెద్దది	228—230
23. అనుదాలు	135—140
24. ప్రత్తి గింజలు	72—75
25. పంచదారపొడి	45—45.25
26. పెద్ద కందిపప్పు	113—115
27. చిన్న కంది పప్పు	101—104
28. మినపప్పు	119—121
29. పెసరపప్పు	130—133
30. శనగపప్పు	
31. సిరిశనగపప్పు	110—116
32. అరకపప్పు	
33. ధనియాలు	265—278
34. ఇలాకిశాయ	130—140

వెండి మార్కెట్

హైదరాబాద్ మే 10 : సమ్రాట్ దుకాణదారులగారి చంద్రయ్య, వెండి బంగారం, నగలు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాద్, ఫోన్ నెంబరు 43080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 362—00
2. వెండి 10 గ్రాములు రు. 3—70

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, మే 10: విజయవాడ ర



పార్లమెంట్ భవనం సెంట్రల్ హాలులో తగిలించిన జవహర్‌లాల్ నెహ్రూ చిత్రాన్ని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఈ నెల 5వ తేదీన ఆవిష్కరించారు. ఈ చిత్రాన్ని శ్రీ ఎస్. రోరిచ్ రచించారు.

అగ్ని ప్రమాదాల్లో 10 మంది దుర్మరణం

గొట్టిపడియ, రామాపురం, మొగిలిపాడు గ్రామాల్లో సంఘటనలు: మొత్తం 600 ఇళ్లు దగ్ధం

(స్వకీయ విలేఖరి)

మార్కాపురం, మే 10

ఇక్కడకు 10 మైళ్ళలో గల గొట్టిపడియ గ్రామంలో ఈ నెల 8 వ తేదీ రాత్రి సంభవించిన అగ్ని ప్రమాదంలో గ్రామంలోని 200 ఇళ్ళు పరశురామప్రీతి అయినవి. నలుగురు వ్యక్తులు అగ్నికి ఆహుతి అయ్యారు.

గ్రామంలోని 4 ఇండ్లు మినహా, అన్నీ పరశురామప్రీతి అయినవి. గొర్రెలు, గడ్డివాములు, అప్పుడప్పుడే ఇండ్లకు చేరిన ధాన్యం కాలిపోయాయి. ఈ దృశ్యము హృదయ విదారకంగావుంది. గ్రామం శ్మశానం కన్నా అధ్వాన్నస్థితిలో వున్నది.

ఒకచోటలో వివాహం సందర్భంగా గాలెలు వండుతున్నారని, మంట రాగానే నీళ్ళ బక్కెట ఘటితంగా అగ్నిప్రమాదం సంభవించి పురంలా బూడిద అయిందని తెలుస్తున్నది.

రామాపురంలో 100 ఇళ్లు దగ్ధం

నలుగురు దుర్మరణం

గిద్దలూరుకు 7 మైళ్లలో గల గుడిమెట్ట మేజరు రామాపురం గ్రామంలో ఈ నెల 7 వ తేదీన అగ్నిప్రమాదం సంభవించి నూరు ఇళ్లు, గడ్డివాములు బూడిదపాలు అయినవి. నలుగురు వ్యక్తులు ఈ ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. ధాన్యం, కాగన్నీనోట్లు దగ్ధమయ్యాయి. సుమారు లక్ష రూపాయల ఆస్తి నష్టం సంభవించింది. దర్యాప్తు జరుగుతున్నది.

మొగిలిపాడులో 300 ఇళ్లు

పరశురామ ప్రీతి

వలాసా, మే 10: శ్రీకాకుళంజిల్లా వలాసా 4 ఫర్లాంగుల దూరంలోని మొగిలిపాడు గ్రామంలో ఈ నెల 4 వ తేదీ మధ్యాహ్నం నిప్పు అంటుకొని 300 ఇళ్లు పూర్తిగా దగ్ధమైనవి. ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందారు. 4 జతల పశువులు, కోళ్లుకూడా మంటలకు ఆహుతి అయినవి.

ఇండ్లలోవున్న విత్తనములతోనూ తిండి గింజలు బూడిదపాలు అయినవి. వలాసా పంచాయతీ అధ్యక్షుడు శ్రీ జి. చంద్రయ్య నాయుడు పురకొంతమంది మొగిలిపాడువెళ్లి పరిస్థితినిచూచి, సోంపేట అగ్నిమాపకదళం వారికి తెలియజేశారు. అగ్నిమాపకదళంవారు వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. వలాసా డివ్యూటీ తహసిల్దార్, సబ్‌కలెక్టర్ దర్యాప్తుచేశారు. ఈ సందర్భంలో పూర్తి సహాయం చేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

శ్రీ సంజీవరెడ్డికి సన్మాన సన్నాహాలు

తెనాలిలో సన్మాన సంఘం ఏర్పాటు

తెనాలి, ఏప్రిల్ 9: శాసన సభ్యులు శ్రీ తరుణరామస్వామి చౌదరిగారి అధ్యక్షతన తెనాలి తాలూకా పట్టణ కాంగ్రెసు కార్యకర్తల సమావేశం ఈ నెల 1 వ తేదీన ఇక్కడ బల్లా సహకార కేంద్ర బ్యాంకు భవనంలో జరిగినది. తాలూకా పట్టణంలోను కార్యకర్తలు దాదాపు 500 లదాకా వచ్చి సభలో పాల్గొనిరి. వచ్చినవారిలో ప్రముఖులు శ్రీ పుతుంబాక శ్రీరాములు, శ్రీ గుదిబండి గోపిరెడ్డి (రేపల్లె పంచాయతీ సమితి అధ్యక్షులు), శ్రీ బొన్నకూటి ఆదినారాయణ (అమృతలూరు పంచాయతీ సమితి అధ్యక్షులు), శ్రీ ఘంటా రామకృష్ణయ్య (తెనాలి పంచాయతీ సమితి అధ్యక్షులు), శ్రీ లంకిరెడ్డి సుబ్బారెడ్డి (కాంగ్రెసు కార్యకర్త, వల్లభాపురం) శ్రీ గోగంటి శివయ్య, శ్రీ కొత్తపల్లి ఉమామహేశ్వరరావు (జిల్లా కైఫీయత్ అధారిత కమిటి అధ్యక్షులు), శ్రీ యడ్లపల్లి కోటయ్య, శ్రీ నీలం రాఘవయ్యనాయుడు, కన్నెగంటి సీతారామయ్య, శ్రీగుమ్మడి కృష్ణారావు, శ్రీ కాశుమూరి సూర్యనారాయణ (మండల కాంగ్రెసు అధ్యక్షుల), శ్రీ లక్కరాజు కృష్ణమూర్తి, శ్రీ పుచ్చయ్యారు పీరారెడ్డి (చుండూరు పంచాయతీ అధ్యక్షులు), మొదలగువారున్నారు. ప్రథమంలో సభాధ్యక్షులు శ్రీ తరుణ రామస్వామి చౌదరిగారు మాట్లాడుతూ, ఈ నెల 16, 17 తేదీలలో తెనాలికి బ్యాంకు స్వర్ణోత్సవ సందర్భంలో వచ్చే ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, కేంద్ర మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, తదితర మంత్రులు, కాంగ్రెసు నాయకులు వచ్చు సందర్భంలోనే తగిన విధంగా వారిని సన్మానించుటకును శ్రీ సంజీవరెడ్డిగార్కి 54 సంవత్సరాలు నిండిన సందర్భంలో వారికి జన్మదినోత్సవ కానుకగా 54 వందల రూపాయలు మూలధనంగా సమర్పించుటకును, స్వర్ణయుగాల పాటి వెలిగించినత్యాగి ఆలకుండావారి వ్రతిష్ఠను కాపాడుటకు తగిన స్వాగత సత్కారాలు జరుపుటకు పూనుకోవాలని విజ్ఞప్తి చేశారు. శ్రీ పుతుంబాక శ్రీరాములుగారు మాట్లాడుతూ, మన తాలూకాలో కాంగ్రెసు కార్యకర్తల యొక్క కార్యక్రమాన్ని తిలకించాలని మన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, కేంద్ర మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగార్లు మన పట్టణానికి వస్తున్న సందర్భంలో స్వర్గీయ ఆలపాటి బేబీలోటు రాకుండా చూడాలనీ అందరం కంటే అత్యధిక స్థాయిలో వారికి స్వాగత సత్కారాలు జరపాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్ర బ్యాంకు అధ్యక్షులు శ్రీ కనగంటి రెడ్డెమ్మ మాట్లాడుతూ, శ్రీ వ జీవరెడ్డి, శ్రీ బ్రహ్మానందరెడ్డి తదితర మంత్రులకు తగినంత విధంగా స్వాగత సన్నాహాలు చేయాలని విన్నవించిరి. శ్రీ జొన్నకూటి ఆదినారాయణ, శ్రీఆవుల గోపాలకృష్ణమూర్తి, శ్రీ రావిపాటి ఆంజనేయులు (జిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షులు) మొదలగువారు మాట్లాడుతూ, మంత్రులకు ఉన్నత స్థాయిలో స్వాగతం ఏర్పాట్లు చేయాలని ఉద్బోధించారు. శ్రీ సంజీవరెడ్డి జన్మదినోత్సవ కానుకగా శ్రీ కన్నెగంటి రెడ్డెమ్మగారు 1000 లు సమర్పించారు. ఈ క్రింది వారితో గూడిన సన్మాన సంఘం ఏర్పాటు చేశారు. కొత్త పల్లి ఉమా మహేశ్వరరావుగారు వందన సమర్పణం చేశారు.

సన్మాన సంఘం

అధ్యక్షులు శ్రీ కన్నెగంటి రెడ్డెమ్మ (జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు, శ్రీ తరుణరామస్వామి చౌదరి ఎం. ఎల్. ఎ. శ్రీ లంకిరెడ్డి లక్ష్మారెడ్డి ఎం. ఎల్. ఎ. శ్రీ రావిపాటి ఆంజనేయులు (జిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షులు), శ్రీ కొత్త పల్లి ఉమామహేశ్వరరావు (జిల్లా లోకల్ కైఫీయత్ అధారిత కమిటి అధ్యక్షులు) శ్రీఘంటా రామకృష్ణయ్య (తెనాలి సమితి అధ్యక్షులు), శ్రీ బొన్నకూటి ఆదినారాయణ (అమృతలూరు సమితి అధ్యక్షులు) శ్రీ గుదిబండి గోపిరెడ్డి (రేపల్లె పంచాయతీ సమితి అధ్యక్షులు), శ్రీ గొర్రెపాటి వెంకటప్పారెడ్డి, శ్రీ వామిడి కోటేశ్వరరావు (తెనాలి పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు, శ్రీ తోలుకూరి వెంకటేశ్వర్లు (పట్టణకాంగ్రెసు కార్యదర్శి), శ్రీ శిఖరం శంకరావు (కార్యకర్త), డాక్టర్ చుక్కూరు వెంకటేశ్వరరావు, శ్రీ కె. వెంకటేశ్వరరావు శ్రీ పుతుంబాక శ్రీరాములు, మాజీ ఎం. ఎల్. ఎ. శ్రీ ఆవుల గోపాల కృష్ణమూర్తి, శ్రీ సంకా వెంకటేశ్వర్లు, గోదవర్తి, వ్యాసో నారాయణ్ హరి, జనాబ్ అబ్దుల్ వాహిద్ పాపాబు శ్రీ బండ్ల పుల్లయ్య, శ్రీ అబ్బరాజరామ సుబ్బారావు, డాక్టర్ చంద్రమవులి సత్యనారాయణరావు, శ్రీయుతులు శ్రీ తాడేపల్లి సీతయ్య, శ్రీ మారెడ్డి, అంకిరెడ్డి, శ్రీ తాడేపల్లి కుటుంబరావు, శ్రీ ఆదుపా రాధాకృష్ణమూర్తి, కన్నెగంటి దానయ్య, గడ్డిపాటి వరసింహారావు, కన్నెగంటిసీతారామయ్య, మారెడ్డి, అంజయ్య, తెనాలి పట్టణ తాలూకా మండల కాంగ్రెసు అధ్యక్ష కార్యదర్శులు, తెనాలి పట్టణ రైల్వే తుల్లర్సు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మొదలగువారుగా కళంకావందుమంది సభ్యులుగా వెల్పరి. కార్యక్రమాలు మరుసుగా సాగు చేస్తున్నవి.

టిబెటన్ పిల్లలకై మరో పాఠశాల ఏర్పాటు

భోపాల్, మే 9: భారతదేశంలో నివసిస్తున్న టిబెటన్ బాలబాలికలకు మరో పాఠశాల ఏర్పాటు చేస్తున్నారు. మధ్య ప్రదేశ్‌లో నేడు పిడిక పరిధిలో దళైలామా రేపు ఈ పాఠశాలను ప్రారంభోత్సవం జరుపుతారు.

దళైలామా రెండు ఏళ్ళక్రిందటి ఇక్కడికి రైలులో వస్తారు. ఈ పాఠశాల విద్యాబోధనే కాక వృత్తివిద్యలు కూడా ఇస్తుంది. దేశంలోని వివిధ పర్యటకప్రాంత పట్టణాలలో టిబెటన్ పిల్లలకు పాఠశాలలు నెలకొల్పే కార్యక్రమం అమలు జరుగుతుంది. కేంద్రప్రభుత్వ గ్రాంటులో నిర్మించే ఈ సంస్థకు కేంద్ర విద్యా మంత్రి అధ్యక్షుడు. ఈ సంస్థలో 332 మంది విద్యార్థులకు నివాస, విద్యాబోధనా సౌకర్యాలు అభిస్తాయి.



డీస్ట్రిబ్యూటర్లు:
మెసర్స్ నిహార్ అండ్ కంపెనీ,
పి. బి. నెం. 148, హైదరాబాద్—12.

బహిరంగ వేలము

కడెం జనరల్ స్టోర్సుయార్డు ఈ క్రింద తెలిపిన ఎమ్.మాగజీన్‌లోని మోటారువర్క్స్ మరియు తుక్కుమిస్తులను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్ డివిజన్ నెం. 1 జి. ఎస్. పి. సి., కడెం, పెద్దూరు పోస్టు, అదిలాబాద్‌జిల్లా వారిచే బహిరంగ వేలములో 20—6—88 తేదీన ఉదయం 10 గంటలయందు విక్రయింపబడును.

1.	నీటిని శుభ్రపరుచేయు యూనిట్—మిలిటరీ టైప్.	...	1 నెంబర్లు.
2.	పోర్డ్ వాటర్ లారీ 600 గాలన్ల కెపాసిటీ.	...	1 ,,
3.	పెట్రోల్ డబ్బీ 5 టన్నులు.	...	1 ,,
4.	గన్‌స్టాండ్‌తోకూడిన చెవ్రలెట్ వెహికల్.	...	1 ,,
5.	పోర్టబుల్—మిలిటరీ టైప్.	...	1 ,,
6.	హాక్ ట్రక్ 10 టన్నులు.	...	6 ,,
7.	జి. ఎస్. పి. డంపర్ 3 నుండి 5 టన్నుల వరకు.	...	3 ,,
8.	మోడల్ కమ్యుయల్ ట్రక్.	...	2 ,,
9.	పోర్టబుల్ 7 టన్నులు.	...	3 ,,
10.	డీసెల్ డబ్బీ 5 టన్నులు.	...	1 ,,
11.	చెవర్లెట్ వ్యాన్ 1942 మోడల్.	...	1 ,,
12.	పెట్రోల్ డబ్బీలు 5 టన్నులు.	...	1 ,,
13.	పోర్డ్ వి. 8 మోడల్ 1943.	...	1 ,,
14.	క్రిస్లర్ సెడన్ కార్ మోడల్ 1932.	...	1 ,,
15.	ఒక్కొక్కటి 8 టన్నులకు ప్రాగుపెట్టబడిన ఇనుప తుక్కు.	...	8 ,,
16.	1.5 కె. డబ్ల్యు. జెనరేటింగ్ సెట్.	...	4 ,,

ఆసక్తికలవారు కడెం జనరల్ స్టోర్ యార్డువద్ద పనిచేయుచోజులలో పై వస్తువులను తనిఖీచేసుకొనవచ్చును.

అమ్మకపు షరతులు

1. వేలములో పాల్గొని పాడదలచినవారు ధరావతుగా రు. 500/—లొబాయను వేలము జరుపు తేదీన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్ డివిజన్ నెం.1, కడెం వారిదగ్గ డిపాజిట్ చేయవలెను.
2. సాధారణముగా హెచ్చుపాటుకు వేలము కొట్టివేయబడును. కాని ఏకారణము తెలుపకయే ఏ పాటనుకాని నిరాకరించుటకు వేలము జరుపు అధికారి రిజర్వు చేసికొనియున్నారు.
3. విజయము పొందిన పాటదారుని ధరావతుసొమ్ము తిరిగి యిచ్చివేయబడును. విజయము పొందిన పాటదారు వెల్లించిన మొత్తము జమచేసికొనబడును.
4. తగువైన అధికారిచే వేలము ఆమోదింపబడుసంతవరకు అమ్మకము పూర్తి అయినట్లు భావించరాదు. సదరు అధికారిచే ఏ కారణము తెలుపకయే అమ్మకము రద్దుచేయుటకి వచ్చును.
5. వేలము జరుపు అధికారిచే పాట ఆమోదించబడిన వెంటనే పాటదారుడు వస్తువులను తీసుకొనిపోవుటకుముందుగా పూర్తి సైకమును చెల్లించవలెను.
6. పై తెలిపిన 5. వ షరతును పాటదారుడు సక్రమముగా పాటించలేకపోయినట్లు అమ్మకము రద్దుచేయబడి, అతను చెల్లించిన ధరావతుసొమ్ము, యితర మొత్తములను భూస్వాధీనపరుచుకొనబడి తిరిగి వేలము జరుపబడును.

(ఎన్. ప్రభాకర్)
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి. రుబ్ల్ యు. డి.,
కన్‌స్ట్రక్షన్ డివిజన్ నెం. 1.

జి. ఎస్. పి. సి., కడెం.
ఆదిలాబాద్‌జిల్లా (ఆంధ్ర)

శ్రీశైలం ప్రాజెక్టు మట్టికట్టలు ఏటిపాలు

కృష్ణానది వరదల ఫలితం

(స్వకీయ విలేఖరి) మార్కాపురం, మే 10:

శ్రీశైలం ప్రాజెక్టు, కాఫర్ డాముకు వేసిన ఎగువ, దిగువ మట్టి కట్టలు మొన్న తేల్లవారుఝామున, కృష్ణానదివరద మూలంగా కొట్టుకుపోయినట్లు తెలియవచ్చింది

రెండు ఏరుల ప్రత్యేక కాంక్రీట్ నిర్మాణములకు నష్టం వాటిల్లినది. ఎంతనష్టం జరిగినదీ తెలియలేదు. నిర్మాణములపై 80 అడుగులపైన ప్రవహిస్తున్నది. ముందుగా పడిన ప్రమాద హెచ్చరిక జరిగినందున పక్కనున్నయంత్రాలను నదీగర్భంనుంచి తరలించినట్లు తెలుస్తున్నది. అయితే నదీ గర్భంలోని పెద్దలలో వుంచివున్నవంటులు, పంపు సెట్లు, ఇతర సామగ్రి నీటిలో మునిగి పోయినందున కన్పించడంలేదు.

ఇంతవరకు మూడుకోట్ల రూపాయలమేరకు కర్చుతో నిర్మాణము జరిగినట్లు తెలుస్తున్నది. [illegible] శ్రీ ఎం. ఎ. రహీం [illegible] ఉటను నిరోధించ [illegible] రాత్రిదాటినట్లు భావిస్తున్నారు. ఈ ప్రాంతాన్ని సందర్శించిన పలువురు ఇంజనీరింగ్ నిపుణులను, విదేశీనిపుణులను సంప్రతిస్తున్నారు.

హైదరాబాద్ నుంచి 'ఆంధ్రపత్రిక' ప్రతినిధి ఇలా వ్రాస్తున్నారు: "కృష్ణానది ఎగువన కురిసిన వర్షాలవల్ల నదిలో నీటిమట్టం కురల సముద్ర మట్టానికి 573 అడుగుల ఎత్తు వరకు పెరిగింది. నిన్న 569 కి తగ్గింది. ఇవాళ ఉదయం 563 అడుగులకు దిగింది. మామూలుగా నీటిమట్టం 540 అడుగులు. ఈ వరద దాదాపు 25 అడుగుల ఎత్తు తగ్గితేనే గాని వరదవల్ల జరిగిన భీభత్సం తెలియరాదని ఒక అధికార ప్రతినిధి నేడు తెలియచేశారు.

"శ్రీశైలం ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎం. ఎ. రహమాన్ ముఖ్యమంత్రిని కలసి పరిస్థితిని నివేదించడానికి యివాళ హైదరాబాదు రావలసి దేరారు. నదిలో ఎగువన దిగువన 1000 అడుగుల దూరంలో వేసిన రెండురాతికట్టలుశాశ్వతమైన కాఫర్‌డాముకట్టలు దానికిఉద్దేశించబడినవి. అవి వరదకు ఎట్లాగూ దెబ్బతినక తప్పదు. అయితే ఈ రెండు రాతికట్టలకు మధ్య వేసిన కాంక్రీట్ డాము ఎంతవరకు దెబ్బతిన్నదో చూడవలసి వున్నది. ఇది వరద తీస్తేనేగాని తెలియరాదని అధికార వర్గాలవారు చెప్తున్నారు."

వరద హెచ్చరిక జరగడంతో ఇంజనీరింగ్ సిబ్బంది, సకాలంలో కర్య తీసుకొనడంవల్ల, శ్రీశైలంలో కాఫర్‌డాము నిర్మాణానికి ఉపయోగించే కోట్లాది రూపాయల విలువగలయంత్రాలు రక్షింపబడినవని.

ప్రాణ నష్టం ఏమీ సంభవించలేదని పి. డబ్ల్యు. డి. అదనపు కార్యదర్శి, ప్రాజెక్టు ఎడ్మినిస్ట్రేటర్ (శ్రీ జి.ఎ.నరసింహారావు)తెలియజేశారు. శ్రీశైలానికి వరద వస్తుందనుకున్న దాదాపు 36 గంటలు ముందుగానే, నది ఎగువ భాగంలో వున్న వారు హెచ్చరించారు. మామూలుగా వరద జూన్ రెండవ వారంలో వచ్చేది. అదృష్ట వశాత్తు కాఫర్ డాము పూర్తి అయింది. లేనట్లయితే, ఆ పని వచ్చే సీజన్‌లో మాత్రమే చేపట్టవలసి వచ్చేది.

గుంటూరు జిల్లా సహకార బ్యాంకు

స్వర్ణోత్సవ కార్యక్రమం

తెనాలి, మే 9: గుంటూరు జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్ (తెనాలి) స్వర్ణోత్సవ సభలు ఇక్కడ 16వ తారీఖు సాయంకాలం 6 గంటలకు జరుగుతాయి. డా. నీలం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు. శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహిస్తారు.

శ్రేయోతులు గొట్టిపాటి బ్రహ్మయ్య (శాసనమండలి అధ్యక్షులు), ఎన్. రామచంద్రారెడ్డి (రెవిన్యూ శాఖామంత్రి) తోట రామస్వామి (సహకారశాఖామంత్రి) ఎన్. చెంచురామానాయుడు (పురపాలకశాఖ మంత్రి) ఎ. బలరామరెడ్డి (విద్యాశాఖామంత్రి), కీలం సిద్ధారెడ్డి (స్టేట్ కోఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షులు) మొదలగు ప్రముఖులు పాల్గొంటారు.

నాయకులు 16వ తేదీ ఉదయం 10 గంటలకు తెనాలి చేరుకుంటారు. 10.30 గంటలకు టి.బి. లో స్వాగతం. 11 గంటలకు కాంగ్రెసు కార్యకర్తలతో ఇష్టాగోష్ఠి, మధ్యాహ్నం 3.00 లకు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు స్వర్ణోత్సవ కార్యక్రమం మహావిష్కరణతో ప్రారంభం. 3.30 గంటలకు పూర్ణకుంభం. సాయంత్రం 6.30 గంటలకు స్వర్ణోత్సవసభ, రాత్రి 10.30 గంటలకు సత్యనారాయణపార్కులో భోజన విందు 11.30 గంటలకు వైజ్ఞానిక ప్రదర్శనాలు.

17వ తారీఖు ఉదయం 7 గంటలకు అల్పాహార విందు. 8.30 గంటలకు జె.ఎం. జె. కాలేజి భవనానికి విద్యాశాఖ మంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి శంకుస్థాపన చేస్తారు. 10 గంటలకు శ్రీ వేంకటేశ్వర సహకార గృహనిర్మాణ సంఘంలో డా. నీలం సంజీవరెడ్డిచే శంకుస్థాపన. 10.15 గంటలకు శ్రీ అలపాటి వెంకట్రామయ్య మున్సిపల్ మార్కెట్‌కు ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిచే ప్రారంభోత్సవం.

మధ్యాహ్నం 2.30 నుండి కాంగ్రెసు కార్యకర్తలతో ఇష్టాగోష్ఠి. సాయంత్రం 4.30 గంటలకు బ్యాంకు ఉద్యోగులతో జిల్లాకాంగ్రెసు సంఘ పర్యవేక్షణ సమావేశం, రాత్రి 7 గంటలకు అలపాటి స్మారక నాటకపోటీల బహుమతి ప్రదాన సభ జరుగుతుంది.

రవీంద్ర సంస్మరణ

కలకత్తాలో రవీంద్రుని పేర రంగస్థలం ప్రారంభం

కలకత్తా, మే 9: రవీంద్రనాథ టాగూర్ స్మృతిచిహ్నంగా "రవీంద్ర స్మరన్" అనే పేరుతో నెలకొల్పబడిన ప్రభుత్వ రంగస్థలానికి 105వ రవీంద్ర జయంతి సందర్భంగా నేడు వేషనల్ ప్రొఫెసర్ డాక్టర్ సునీతకుమార్ చటర్జీ ప్రారంభోత్సవం జరిపారు.

ప్రారంభోత్సవానికి ప్రముఖులు హాజరయ్యారు. డాక్టర్ చటర్జీ దీపం వెలిగించి ప్రారంభోత్సవం జరిపారు. పశ్చిమబెంగాల్, ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహించారు.

డాక్టర్ చటర్జీ ఈ సందర్భంగా ప్రసంగిస్తూ, భారత సంస్కృతి, భావనైపుణ్యాల అభివృద్ధికి రవీంద్రునికృషి అద్వితీయమైనదని అన్నారు.

"రవీంద్రుడు కేవలం భారతదేశానికే చెందలేదు. ఈయన విశ్వకవి. భారతదేశం రవీంద్రునివంటి కుమారుని కన్నందుకు గర్వపడుతున్నది. ఆయనలాంటివారి వ్యక్తిత్వంవల్ల భారతప్రతిష్ట ప్రపంచ దేశాలలో ఇనుమడించింది" అని ఆయన అన్నారు.

టాగోర్ స్మారకచిహ్నంగా నాటక రంగస్థలం స్థాపించాలని 1958 లో డాక్టర్ బిధాన్‌చంద్రరాయ్ నూనన చేశారు. 1961లో శ్రీ జవహర్‌లాల్ రవీంద్ర శతజయంతినాడు దీనికి శంకుస్థాపన చేశారు.

—:o:—

హైదరాబాద్, మే 10: ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలో 155 వ మైలురాయి తుంగభద్ర ప్రాజెక్టు దిగువ కాలువను మే 31 వరకు మూసివేస్తారని తుంగభద్రబోర్డు ప్రతినిధి ఒకరు చెప్పారు.

నాల్గవ ప్రణాళికలో 30 లక్షల మందికి ఎన్. సి. సి. శిక్షణ

శ్రీ వీరేంద్రసింగ్ ప్రకటన: విశ్వ విద్యాలయాలలో పాఠ్యాంశంగా ప్రవేశపెట్టే యోచన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మే 10: ఎన్. సి. సి. దళం చేసు సుస్థిర రూపం దాల్చవలసి, అది యుద్ధం అందరికీ సంతృప్తికరమైన విధంగా పనిచేస్తున్నదని ఎన్. సి. సి. డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ వీరేంద్ర సింగ్ నిన్న ఇక్కడ చెప్పారు.

మేజర్ జనరల్ వీరేంద్ర సింగ్ నిన్న సాయంకాలం ఇక్కడ జూబిలీ హాలులో పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, నాల్గవ ప్రణాళికలో దేశమంతటా 30 లక్షల మంది ఎన్. సి. సి. కేడెట్లు ఉండాలన్నది లక్ష్యంగా నిర్ణయించబడ్డు తెలిపారు. ఎన్. సి. సి. శిక్షణ పొందినవారు సైనికదళం, వౌకాదళం, వైమానిక దళంలో చేరవచ్చునని, పోలీసు, భద్రతా దళాల విభాగాలలోకూడా వారు చేరవచ్చునని ఆయన అన్నారు.

దేశంలో దాదాపు అయిదు లక్షలమంది ఎన్. సి. సి కేడెట్లు ఉన్నత కోర్సులలో శిక్షణ పొందారని ఆయన చెప్పారు. నేడు కళాశాలలలో విస్తృతంగా ఎన్. సి. సి. శిక్షణ గరపుతున్నారని, బెంగుళూరులోని నృపతుంగ విశ్వవిద్యాలయం ఎన్. సి. సి. ని మామూలు బోధనాంశాలలో ఒకటిగా చేర్చడానికి అంగీకరించినదని, మిగతా విశ్వవిద్యాలయాలుకూడా ఈ విషయాన్ని పరిశీలిస్తున్నదని, అంతర విశ్వవిద్యాలయాల బోర్డు ఒక నిర్ణయం తీసుకోవలసి వున్నదని శ్రీ వీరేంద్రసింగ్ పేర్కొనగా వారు చెప్పారు.

ఒక ప్రశ్నకు శ్రీ సింగ్ సమాధానమిస్తూ, దేశంలోకల్లోలాలు, అంతఃకలహాలను అణచేందుకు ఎన్. సి. సి. దళాన్ని ఉపయోగించడం జరగదని, భూకంపాలు, వరదలువంటి ఉపద్రవాలు సంభవించినప్పుడు మాత్రమే వారిని పిలవడం జరుగుతుందని, అత్యవసర పరిస్థితిలోమాత్రమే తీర రక్షణ చర్యలకోసం ఎన్. సి. సి. దళాల సేవను వినియోగించుకోవడం జరుగుతుందని తెలిపారు.

ఇటీవల భారత్—పాక్ సంఘర్షణ సమయంలో ఎన్. సి. సి. దళం నిర్వహించిన పాత్రను గురించి ఆయన వివరించారు. కేడెట్లు, ఆఫీసర్లు సమర్థంగా తమ కార్యకలాపాలు నిర్వహించినందుకు ఆయన సంతృప్తి వ్యక్తంచేశారు. ఎన్. సి. సి. దళాలను యువజనులలో ఏర్పాటైన క్రమశిక్షణాయుతమైన దళమని, జాతీయ సమైక్యత పరిరక్షణలోను, మాతృభూమి పరిరక్షణలోను ఈ దళానికి ప్రధానపాత్ర కలదని ఆయన చెప్పారు. ఇటీవల పాకిస్తాన్‌తో పోలాటం సందర్భంలో పరిశుద్ధ ప్రాంతాలలో పనిచేసిన వారందరిని ఆయన ప్రశంసించారు.

శ్రీ వీరేంద్రసింగ్ స్థానంలో ఎన్. సి. సి. డైరెక్టర్ జనరల్‌గా నియమింపబడనున్న మేజర్ జనరల్ ప్రేమచంద్‌కూడా ఈ సమావేశానికి హాజరైనారు.

—:o:—

వివాహము

హైదరాబాద్, మే 9: ఉస్మానియా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.కె. నాయక్ కుమార్తె చి.సౌ. దేవయానికి, ప్రముఖ వాణిజ్యవేత్త శ్రీ భీమ్‌సేహాయ్‌దంగర్ సేఠాయ్ కుమారుడు చి. నవీన్‌చంద్రకు గతరాత్రి ఇక్కడ గుజరాతీ విద్యామందిర్‌లో వైభవోపేతంగా వివాహం జరిగింది. ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ఆయన పత్నీమణి శ్రీమతి రాఘవమ్మ, రాష్ట్ర మంత్రులు, శాసన సభ్యులు, కార్పొరేషన్ సభ్యులు, తదితర ప్రముఖులు ఈ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

ప్యాక్టరీల ఇన్‌స్పెక్టరుగా విడుదలైన శ్రీ వి. బంగారురాజును కాకినాడ ప్యాక్టరీల ఇన్‌స్పెక్టరుగా విడుదలించారు.

తమిళంలో మద్రాసు పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరీక్షలు

భక్తవత్సలం వివరణ

కోయంబత్తూరు, మే 9: మద్రాసు పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరీక్షలు భాషగా తమిళాన్ని ప్రవేశపెట్టటానికి రాష్ట్రప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నదని, ముఖ్యమంత్రి శ్రీ ఎమ్. భక్తవత్సలం నిన్న యిక్కడ చెప్పారు.

తమిళంలో బోధనకై ఏర్పాటైన కళాశాల అధ్యాపకుల సదుస్సు ప్రారంభిస్తూ, రాష్ట్రం అన్ని కళాశాలలలోనూ, తమిళం బోధనాభాషగా ఒక సెక్షన్ ప్రారంభించాలని ప్రతిపాదించబడినదని, దానితోపాటు ఇంగ్లీషు కూడా బోధించబడుతుందని శ్రీ భక్తవత్సలం అన్నారు. విదేశాలలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సు చదవదలిచినవారు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చు నన్నారు.

అఖిలాంధ్ర ఉర్దూ మహాసభలు

విజయవాడలో మే 28, 29 తేదీలలో

విజయవాడ, మే 9: అఖిలాంధ్ర ఉర్దూ మజ్లిస్, రీగల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యాన మే 28వ తేదీన ఇక్కడ అఖిలాంధ్ర ఉర్దూ మహాసభ జరుగుతుంది. కేంద్ర విద్యాశాఖ సీటిపొరుదల శాఖ స్టేట్ మంత్రి డా. కె.ఎల్. రావు ఈ మహాసభను ప్రారంభిస్తారు.

ఈ మహాసభకు విచ్చేసే అఖిలభారత ముస్లిం మజ్లిస్—ఎ—ముషావరత్ సభ్యులకు 29వ తారీఖు గౌరవ స్వాగత సన్మానాలు జరుగుతాయి. 29 రాత్రి 9.30 గంటలకు అఖిలాంధ్ర ఉర్దూ ముషాయిరా (ఉర్దూ కవుల గోష్ఠి) జరుగుతుంది.

ఈ ఉత్సవాలను జయప్రదంగా నిర్వహించేందుకు తగినఏర్పాట్లుచేసేందుకు శ్రీయుతులు ఎస్.ఎం. ఖుద్దూస్ (విజయవాడ పుర పాలక సంఘ అధ్యక్షులు) చేర్మెన్ టి. రాప్పి రెడ్డి, పద్యుద్ అహమ్మద్‌అలి (ఉపాధ్యక్షులు) అబ్దుల్ రహీమాన్(కార్యదర్శి), అబ్దుల్‌సలాం, పద్యుద్ అల్తాఫ్‌హుస్సేన్, అబ్దుల్ లతీఫ్ (సంయుక్త కార్యదర్శులు), నాజీర్‌అహమ్మద్

గంటల పంచాంగం

శ్రీ విరాభవనామ సం: వైశాఖ బ॥ పంచమి 1966 సం. మే 11 బుధవారం

అమృత ఘడియలు: రా. 3 42 ; శకునం: పొట్టి, వర్జ్యం: ప. 9 29 మొదలు 11.15 వరకు.

1966 సం. మే 12 గురు వారం అమృత ఘడియలు: పొట్టి ; శకునం: ఉ. 7.40 ; వర్జ్యం: ప 12.7 మొదలు 1.55 వరకు.

ఆంధ్రపత్రిక

పాఠకులకు విజ్ఞప్తి

ఆంధ్రపత్రిక యొక్క చందాదారులు తమ చందాలను పంపుటకు లేదా చిరునామా మార్పు చేయుటకు పత్రికా కార్యాలయమును సంప్రదించగలరు.

(పంపిణీ విభాగము)

శ్రీ విరాభవనామ సం. వైశాఖ బ॥ పంచమి బుధవారం

ఇండోనీసియాతో సంబంధాలు

—:o:—

ఇండోనీసియాతో భారత దేశం సంబంధాలు తిరిగి బాగుపడే లక్షణాలు కన్పిస్తున్నాయి అందుకు అచ్చట డా. సుకర్ణో ప్రభావం దాదాపు అస్తంగతం కావడం, సుబాంద్రియో పదవీచ్యుతుడు మొదలైనవారిని కారణాలుగా పేర్కొనవచ్చు. ఇంతకంటే ముఖ్యమైన కారణం ఒకటి ఉంది. అది 1965 చివరి రోజుల్లో కమ్యూనిస్టులు చేసుకుపుండి లేవదీసిన తిరుగుబాటు. ఆ తిరుగుబాటు గనుక నిజంగా విజయమైతే ఆగ్నేయాసియా అస్తవ్యస్త స్థితిలో పడి అయితే నేపాలు, మలేషియన్, సుపార్డోల దాష్టీకత్వంవలన ఇండోనీసియాయే గాక, ఆగ్నేయాసియా అంతకూ ఒక గొప్ప ప్రమాదం తప్పి పోయింది.

ఇప్పుడు ఇండోనీసియాలో అంతరంగికంగానేమి, అంతర్జాతీయంగానేమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలలో మార్పు వస్తున్నదంటే అందుకు ఇదే ప్రధాన కారణం. కమ్యూనిస్టు చైనాతో విరోధం వచ్చినప్పుడు కాని, రాకపోయినా కాని, ఈ ప్రాంతపు దేశాలకు అనుసరించతగుమార్గం ఒక్కటే ఉంది. అది చుట్టుప్రక్కలున్న అన్ని దేశాలతోనూ సన్నిహితమైన సంబంధాలను పెంచుకోవడం. చైనా అనుసరించే విధానంలో ఆయా దేశాలమధ్య సయోధ్య లేకుండా చెయ్యాలన్నది ప్రధాన విషయం. ముందు ఇండోనీసియా, ఇప్పుడిప్పుడు పాకిస్తాన్ ఈ రకమైన ప్రభావానికి లోనయ్యాయి. అయితే చైనా ఉచ్చు బాగా బిగియక ముందే ఇండోనీసియా కన్నుతెరిచింది అదిపాకిస్తానికుకూడా తెలియింది. అందుచేత ఆ దేశం చైనాతో చెలిమి చేస్తున్నప్పుడు కళ్ళు తెరుచుకు చేయవలసిన పరిస్థితి ఏర్పడింది

ఇటువంటి పరిస్థితిని అనుభవ పూర్వకంగా పెరిగిన కారణంచేతనే ఇండోనీసియా ఇప్పుడు ఇరుగు పొరుగు రాజ్యాలతో సన్నిహిత సంబంధాలు కాకపోయినా, సత్సంబంధాలనూ పెంచుకొనడానికి ప్రయత్నిస్తున్నది ఇచ్చట సుహార్తో ఒక మంచిపని చేశారు. డా. మల్లిక్‌ను విదేశాంగ మంత్రిగా పేరుకొన్నారు డాక్టర్ మల్లిక్ తన కార్యభారాన్ని చక్కగా నిర్వహిస్తున్నారు. మలేషియా తో సంఘర్షణను తొలగించుకొనడం కోసం ప్రయత్నం చేస్తున్నారు. భారత దేశంతో సన్నిహిత సంబంధాలకోసం యత్నిస్తున్నారు. తాయిలాండ్‌తో సత్సంబంధాలకోసం ప్రయత్నం మొదలు పెట్టారు జపాన్‌తో మంచి సంబంధాలను పెంచుకొనని పక్షంలో ఇండోనీసియా దెబ్బతింటుంది ఈ విషయాన్ని కూడా ఇండోనీసియా గ్రహించింది.

ఇతర దేశాలతో సంగతి ఎట్లా ఉన్నా, భారత దేశంతో తిరిగి సత్సంబంధాలు ఏర్పడ్డానికి ఇండోనీసియా ముందు కొన్ని పనులు చెయ్యవలసిఉంది. భారత పాకిస్తాన్ సంఘర్షణ సమయంలో ఆ పోరాటాన్ని నివారించడానికి కృషి చేయవలసింది పోయి, ఇప్పటి ఇంతో నీసియా నాయకుడు ఆ పోరాటాన్ని తీవ్రం చేసేందుకు కృషి చేశారు. మలేసియాపట్ల అనుసరిస్తున్న సంఘర్షణ విధానం యాక్కడ పాడిగింపే ఇది అందుకే మలేసియా అప్పుడు భారత దేశాన్ని గట్టిగా సమర్థించింది. ఈ కారణంచేత భారత దేశంతో ఇండోనీసియా సంబంధాలు బాగుపడడానికి, మలేసియాతో ఇండోనీసియా సంబంధాలు బాగుపడడానికి సంబంధం ఉంది. ఈ విషయం ఇంతి క్లిష్టం గనుకనే విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ మంత్రుల స్థాయి సమావేశం జరిపితే బాగుంటుందని సూచించారు. ఇందుకు ఇండోనీసియా అమోదిస్తుందనే అనుకోవాలి చైనా ప్రమాదాన్ని తట్టుకోవాలంటే ఆగ్నేయాసియాలోని ఇతర రాజ్యాలన్నీ ఏదోవిధంగా కలిసికట్టుగా ఉండక తప్పదు. ఇప్పుడు ఇండోనీసియా చైనా చేతుల్లో చైనా పద్ధతి కమ్యూనిస్టుల చేతుల్లో ఉండిన అనుభవం ఆగ్నేయాసియాలో అటువంటి పరిస్థితిని లేవదీస్తే అందువల్ల ఒక్క ఆసియా కేగాక ఆఖిల ప్రపంచానికికూడా మేలు జరుగుతుంది.

—:o:—

మూడవ బాంబు

—:o:—

చైనా ఇంతకుపూర్వం రెండు అణు బాంబులను పరీక్షచేసింది ఇప్పుడు మూడవ బాంబును ప్రేల్చింది అయితే ఆ పూర్వపు బాంబులకు ఈ బాంబుకు తేడా ఉంది. అవి మామూలు అణు బాంబులు. ఇది హైడ్రోజన్ బాంబు. అంటే చైనాకు ఇప్పుడు అణుబాంబులేకాక హైడ్రోజన్ బాంబు రహస్యంకూడా తెలిసిందని అర్థం. అందువల్లనే అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్ రస్క్ చైనా సాగించిన కొత్త బాంబు పరీక్ష వలన అంతర్జాతీయంగా అనేక సమస్యలు ఏర్పడగలవని అన్నారు.

ప్రపంచంలో అణ్వస్త్ర నిర్మాణ సమర్థులైన రాజ్యాలు కొన్ని ఉన్నాయి వీటిలో కొన్ని రాజ్యాలు చైనా పరిధుల్లోనే ఉన్నాయి ఆ రాజ్యాలలో పూర్వమునుంచి కూడా అణ్వస్త్రాలను నిర్మించాలనే ప్రబలమైన వర్గాలు కొన్ని పని చేస్తున్నాయి ఇప్పుడు ఈ మూడవబాంబు పరీక్ష వలన ఈ వర్గాలు ఇంకా ప్రబలం కావచ్చు.

చైనావంటి దేశం ఉన్నదీ అంటే, ఆ దేశం చేతుల్లో ఇటువంటి అస్త్రాలు ఉన్నందువల్ల ఎప్పుడు ఏమి ప్రమాదం జరుగుతుందో చెప్పలేము. పైగా ఇటువంటి అస్త్రబలం వలన ఆ దేశం ఇప్పటికన్నా, పట్టూ విడుపూ లేని రాజ్యంగా తయారు కావచ్చు. అందువల్ల ఇప్పుడు ఈ పరిస్థితి ప్రపంచానికి, ముఖ్యంగా ఆసియాకు ప్రమాదభూయిష్టంగా తయారవుతున్నది.

అయుధబల, అస్త్రబల, సైనిక బలాల విషయంలో డీగాల్ సిద్ధాంతం ఒకటిపుంది. మొదట్లో అణ్వస్త్ర బల సముపార్జనం డబ్బు ఖర్చుతో కూడిన విషయమే అయినా, అనంతర కాలంలో రక్షణ వ్యయం తగ్గడానికి, అనల్పమైన బలాన్ని ఆ అస్త్రాలు ఉన్న రాజ్యాలకు సమకూర్చి పెట్టడానికి ఉపయోగపడుతున్నదన్నది ఈ వాదం యొక్క సారాంశం ఇప్పుడు చైనా డీగాల్ ఈ సిద్ధాంతాన్ని అనుసరిస్తున్నట్లు తోస్తున్నది.

అమెరికా రక్షణశాఖ మంత్రి శ్రీ మెక్‌నమారా చెప్పినదాన్నిబట్టి 1971 నాటికి సర్వ సంపన్నమైన అణ్వస్త్ర బలాన్ని సమకూర్చుకోవాలని చైనా యత్నిస్తున్నట్లు విదితం అవుతున్నది. అందువల్ల ఈలోగానే నిరాయుధీకరణం విషయమై ప్రపంచంలో అన్ని రాజ్యాలు అమోదించే పద్ధతిలో ఒప్పందాన్ని అన్నా కుదుర్చుకోవాలి. లేదు చైనా సుగట్టిగా శిక్షించనైనా శిక్షించాలి ఇందులో దేన్ని గురించి ఆలోచించినా, అనతి కాలంలో ఇవి సాధ్యమై వచ్చే విషయాలుగా కనిపించడంలేదు. నిరాయుధీకరణం విషయంలో చైనా కలసి వచ్చే ఎత్తే కనిపించడంలేదు ఇంతవరకు ఆ దేశం మాస్కో ఒప్పందాన్నే అమోదించలేదు. పైగా ఆ ఒప్పందాన్ని పెద్ద ప్రతిబంధకంగా అభివర్ణిస్తున్నది మరి ఇది అణ్వస్త్ర పరీక్షలకు సంబంధించిన ఒప్పందం ఇన్ని కారణాలచేత ఇప్పుడు ప్రపంచానికి చైనా ఒక్క రాజకీయ సమస్యగానేగాక, అత్యంతము జటిలమైన సైనిక సమస్యగా కూడా సిద్ధం అయిపోయింది

సింహావలోకనం:

గూఢచారి విభాగంలో లోపాలు

అమెరికాలోని గూఢచారి సంస్థను గూర్చి వరుసగా అయిదు ప్రశంసనీయమైన వ్యాసాలను ప్రచురించి 'న్యూయార్క్ టైమ్స్' ప్రభుత్వానికి, అమెరికా ప్రజలకు మహోపకారాన్ని కావించింది ఈ వ్యాసాలను చూసి భారత్ తన స్వంతి గూఢచారి యంత్రాంగాన్ని గురించి ఒక్కసారి సింహావలోకనం చేసుకుంటే ఎంత బాగుంటుంది!

కొని ఈ కొక్కెం నొక్కితే అవకాశం కనబడ లేదు. మనపాటిట రక్షణ సంబంధవలుభంగా వుండనే వున్నాయి. అంతేకాదు. 'న్యూయార్క్ టైమ్స్' చూపినంత సిహనివికి మనదే తంగ్ వివత్రికా ఒడిగట్టలేదు. ఇంతకన్న అనలు కారణం ఒకటి వున్నది. అదితేత శ్రేయస్సు అనే పేరుతో ఏనగూడచారి సంస్థ (ఇన్టెలిజన్స్ బ్యూరో) కార్యకలాపాలు బహు గోప్యంగా వుంచటం జరుగుతున్నది. రహస్య సమాచారం నిషయమై, ఇతర ప్రజాస్వామిక ప్రభుత్వాలు అలవాటుగా తప్పనిసరిగా ప్రజలకు అందచేస్తున్న సమాచారంలో ఒకవేళనైనా అసలహస్య సమాచారాన్నిబైట పెట్టడానికి భారత ప్రభుత్వం వప్పుకోవటం లేదు.

గూడచారి సంస్థపై ప్రజల దృష్టి పడకుండా ప్రభుత్వం కాపాడుతూవస్తున్నది. భారతలో కాని మరేదేశంలోకాని ప్రజల దృష్టినుండి ఇంత సక్రమంగా రక్షింపబడుతున్న సంస్థ మరొకటిలేదు. యుద్ధసమయంలో కాని శ్రీ కృష్ణమాచారి రక్షణమంత్రిగా పనిచేసిన రోజుల్లో కాని సాయుధబలాలను కూడా ప్రభుత్వం ఇంతటి శ్రద్ధతో చూపివుండలేదు. గూడచారిసంస్థ అనోచరంగా పనిచేస్తున్న ప్రభుత్వం కావచ్చును. లేదా జరపివచ్చును. కాని అది అదృశ్యసంస్థగా అయితైంది. అప్పుడప్పుడు ఈసంస్థ కొంతమంది పిరుల ప్రాథమిక హక్కులపై గట్టిదెబ్బ తీస్తుంటుంది. అట్టి హీరులు మనవో మిగతా అందరికీ ఇది కంటికి కనబడని సంస్థగానే వుంటున్నది.

గూడచారి సంస్థ వ్యవహారాలలోకి తొంగి చూడకుండా పార్లమెంటును కూడా నిరోధించ గల్గారు. ఈ సంస్థ కొన్ని సందర్భాలలో తన విభుక్త ధర్మాన్ని బొత్తిగా నిర్వహించలేక పోవటం తత్ఫలితంగా వున్నత జాతీయ ప్రయోజనాలు దెబ్బతినటం వరుసగా జరుగుతూ వచ్చాయి. ప్రజల మాదిరిగానే పార్లమెంటు సభ్యులు తమపొరపాటు అయినాసు గురించి తదనంతరకు ఆందోళన చేస్తూ వున్నారు. కాని ఇటువంటి సందర్భాలన్నిటిలో చైనీయులాడి, పాకిస్తానీలు పెద్దపెట్టున కాశ్మీరులోకి పొరబడటం మిజోల తిరుగుబాటు, దేశమంతటా చెలరేగిన ఉద్వేగకాండలూ మున్నగునవి దేశీయాంగమంత్రి సమక్షంగా జరిగినిలబడి తమగూడచారి శాఖలు తాము చేయవలసిన పనిని అత్యంత చాకచక్యంతో నిర్వహించాయని, అయినప్పటికీ దేశం ఏమడుగుండంలోనో పడిపోయి వున్నట్లయితే ఆతప్పుతన గూడచారి యంత్రాంగానిది తప్ప మిగతా అందరిదీ అని గట్టిగా వాదిస్తూ వచ్చారు.

చిత్రమేమిటంటే ఆయన ఇటువంటి ప్రకటనలు చేసినా సాధారణంగా తప్పించుకోగలుగుతున్నారంటే అందుకు కాంగ్రెసులో అధిక సంఖ్యాకులు వుండటమే కారణం. ప్రతిపక్షాలవారు వుండబట్టలేక నోరెత్తితే 'ప్రకాశీయన్న' అంటూవాళ్ల నోళ్ళు నొక్కివేస్తున్నారు.

మన గూడచారియంత్రాంగం చాలినంతగా వున్నదా, సామర్థ్యంతో పనిచేస్తున్నదా అనే విషయాలను నిర్ధారించుకోవటానికి గత రెండు దశాబ్దాల కాలంలో గూడచారి సంస్థ ఎలా పనిచేసింది క్షుణ్ణంగా పరిశీలించటం అత్యంతావశ్యకం. శ్రీ నందా కాని, దేశీయాంగశాఖవారి చెప్పిన మాటలుమటుకే కాకుండా యదార్థ విషయాలు, వచ్చిన ఫలితాలు బట్టి ఈ నిర్ధారణ చేయాలి.

బహిరంగంగా ఈ పరిశీలన జరిపించాలని సూచించటంలేదు. అయితుగురు లేక ముగ్గురు ప్రముఖులతో రాష్ట్రపతి ఒక సంఘాన్ని ఏర్పాటు చేయవచ్చును. వారు రహస్యంగా దర్యాప్తు జరిపి, ఏ విషయాలైతే బైటపెట్టవచ్చు సమముంటారో వాటిని ప్రకటిస్తే గూడచారిసంస్థ తాలూకు ఈ చిదంబర రహస్యం ఏమిటో వెలికి తీయవచ్చును— ప్రతివిషయాన్ని రహస్యంగా వుంచటానికి ప్రస్తుతం జరుగుతున్న కుట్రను భగ్నం చేయవచ్చును.

ఈవిధంగా దర్యాప్తు చేయటం తర్వాత ఒక నివేదికను ప్రకటించటం. ఇది రహస్య సమాచారాన్ని గూర్చి వివేకవంతమైన చర్చను జరుపుకోవాలంటే ముందుగా జరగవలసిన పనులు. అంతేకాదు, ప్రభుత్వానికి పట్టుకున్న అవినీతాన్ని పరిశ్రీ రహస్య సమాచార సేకరణను సంబంధించిన అయిధాలకు వదులుపెట్టించి కొత్తరూపాన్ని యివ్వాలన్నాకూడా ఈ పనులు జరిగితీరాలి. ఇప్పుడు ప్రజలదృష్టి సోకకుండా గూడచారిశాఖను కంటికి రెప్పలా కాపాడుతున్నది ప్రభుత్వం. ఈ పరిస్థితి కొనసాగితే గూడచారి యంత్రాంగంలోని వారు బాధ్యత లేకుండా మెలగటం, బొత్తిగా అనమర్థులుగా తయారు కావటం జరుగవచ్చును.

* * *

అయితే గూడచారి సంస్థపై దర్యాప్తు జరిగేంతవరకు కాదుకుని కూర్చోకుండా తమలోనా ఆ సంస్థలోని కొన్ని లోపాలను సరిచేసి చెప్పుకోవటం మంచిది.

మొదటిది ఈ శాఖలో ఇంచుమించు అంతా పాలేనువారే వుంటున్నారు. దీని ప్రధాన కార్యాలయంలో సాయుధ బలాల అధికారులు కొద్దిమంది మాత్రమే వున్నారు. కొన్ని సంవత్సరాలప్రకారం ఈ శాఖలో బ్రాంచి యర్ స్థానాలు కొద్దిమంది యువ పట్టభద్రులను నేరుగా నియమించారు. వీళ్ళు తప్పిస్తే గూడచారి సంస్థలో వున్నవారంతా మొదట కానిస్టేబుళ్ళు, ట్రాఫిక్ పోలీసుల్లు లేక రాష్ట్రాలలో ఇ. పి. ఎస్. అధికారులుగా జీవితాలను ప్రారంభించినవారే. వీరిలో కొద్దిమందిని మాత్రమే ఈ శాఖలో శాశ్వతంగా వుంచటం జరుగుతున్నది. ఎక్కువమంది కొన్నాళ్ళుపాటు ఇందులో నియోగించబడటం, అటుపిమ్మట వాళ్ళు తిరిగి రాష్ట్రాలలోని రెగ్యులర్ పోలీసుబలంలో చేరిపోవటం సంభవిస్తున్నది. ఈ పెద్దమనుష్యులకున్న పుట్టుపూర్వోత్తరాలు, శిక్షణ, అభిరుచులు దొరణులు వారిని రహస్య సమాచార సేకరణ కార్యభారానికి ఎలా అర్హుల్ని చేయగలవో సామాన్యుల వూహకు అందని విషయం.

రహస్య సమాచార సేకరణ నేటిరోజులో అత్యంత క్లిష్టమైన వ్యవహారంగా తయారైంది. ఈ పనిలో పోలీసు అధికారులు వివిధశాఖల అధికారుల సహకారం మాత్రమే కాకుండా అర్థశాస్త్రవేత్తలు, చరిత్రకారులు, ఇతర విద్యావేత్తలు, శాస్త్రజ్ఞులు, నిపుణుల సహకారం కూడా ఎంతో అవసరం. ఇంతటి క్లిష్టమైన కార్యభారంలో పాలినువారు ఒకవంతు పనినిమాత్రమే చేయగలరని బాగా వెనుకబడివున్న బడుగుదేశాలు కూడాగ్రహించుకున్నాయి. కాని మన గూడచారి సంస్థకు మాత్రం ఇంకా జ్ఞానోదయం కాలేదు. బ్రిగేడియర్‌లో లేదా బరోడాలో పోలీసు డ్యూటీ నూరింటెంటెంట్‌గా పని చేయటానికి అర్హుడైన వ్యక్తికి చైనా కమ్యూనిజం మొదలుకుని, అణ్వస్త్రశక్తివరకు సకల విషయాలుపైతం క్షుణ్ణంగా తెలుసునని, ఆ విషయాలపై అతడు నిపుణుడని భావిస్తున్నట్టు కనబడుతున్నది.

ఇటీవల రోడీషియాకు చమురు సరఫరా కాకుండా తైలవాహక నౌకలను ఆటకాయించినప్పుడు 'మొజాంబిక్‌లోని రేవుపట్టణం 'లారెంజో మార్క్వెస్' ప్రాముఖ్యంలోకి వచ్చింది. ద్వితీయ ప్రపంచ సంగ్రామ సమయంలో ఈ పట్టణం రహస్య సమాచార సేకరణకు ఒక ముఖ్యమైన కేంద్రంగా వున్నదని, ఆనాడు లారెంజో మార్క్వెస్‌లో బ్రిటిష్ గూడచారిగా శ్రీ మాల్కోమ్ ముగ్గరిడ్జి పనిచేశారని, ఇటీవల ఈ పట్టణం ప్రాముఖ్యంలోకి వచ్చినప్పుడు బైటపెట్టారు. ఆ సమయంలోనే ఆఫ్రికా పశ్చిమకోస్తాలో బ్రిటిష్‌గూడచారి శ్రీ గ్రాహంగ్రీన్ పని చేశారు. భారత్‌లో ఇటువంటి ప్రతిభావంతులను ఉపయోగించుకోవటం అన్నది కాపాడలేని విషయం.

గూడచారిశాఖలో ఎక్కువమంది పోలీసులు వుండటం, పోలీసు అధికారి దీనికి అధిపత్యం వహించడం వల్ల ఈశాఖ దెబ్బతింటున్నది. అయితే ఒకేపోలీసు అధికారి అనేకసంవత్సరాలుపాటు ఈశాఖకు డైరక్టరుగా పనిచేయటం వల్ల కూడా దీనికి ప్రయోజనం చేకూరదు. ఈసంస్థ మితిమీరి ఒకేవ్యక్తి యిష్టానుసారం మలబడినట్టు కనబడుతున్నది. ఇలా జరుగకూడదని మంత్రివర్గం ఆదేశించినప్పటికి గూడచారి సంస్థ డైరక్టరుకు ఎన్నిసార్లు పదోన్నతికాలాన్ని పొడిగించారంటే ఆయన అసలు ఎన్నడైనా పదవినుండి విరమిస్తారా అని పలువురు అనుమానించటం ప్రారంభించారు. కాని చివరకు రెండేళ్ళ క్రితం ఆయన పదవి విరమణ కావించారు. కాని మరికొద్ది నెలల్లో మరో పొడిగింపుతో ఆయనను తిరిగి గూడచారి వ్యవస్థకు రప్పించి వేయటం జరిగింది.

గూడచారి శాఖ నిర్వహణ ఎంతతప్పులతడకగా వున్నదో వివరాలలోకి దిగటం సాధ్యమూ కాదు. అవసరముకాదుకనినిశాఖదానిప్రాంతీయ విభాగాలు ఎంత సామర్థ్యంతో పనిచేస్తున్నాయో వీటి శక్తి ఎంతటిదో తెల్పటానికి ఒకభారత పౌరుని విదేశ యాత్ర దీనదాన్నిబట్టిచూడవచ్చునంగా తీసుకోవచ్చును. మొదట అసలు వీసాను పొర్తుకు దరఖాస్తు పెట్టుకునే భారత పౌరునికి గూడచారిశాఖ ఆమోదం ఎందుకో అర్థంకావటం లేదు. ఈసంబంధంలో ఇక్కడ ఒకవిషయాన్ని గుర్తుకు తేలాలి. వీసాపోర్టుల విషయంలో ఈశాఖకు విదానికి 'వీటో' చేసే అధికారం వున్నది కాబట్టి ఈ శాఖ తాలూకు పెద్ద ప్రాంతీయ కార్యాలయాల్లో ఒకటి ఒక దరఖాస్తుదారుని లక్షణాలతో 'జాతీయవిరోధి' ఒకటని చెబుతూ వీసాపోర్టు మంజూరు చేయవద్దని ఇటీవల విదేశాంగ మంత్రిత్వ శాఖకు సలహాయిచ్చింది.

* * *

సాయుధ బలాలకు అవసరమైన రహస్య సమాచారాన్ని కూడా గూడచారి సంస్థే సేకరిస్తున్నది. ఇది తగులు పడుతున్న వ్యవహారం. ఈ క్షేత్రంలో త్వరితగతిని గట్టి సంస్కరణలను ప్రవేశపెట్టడం అవసరం. అస్థిరకాల రహస్య సమాచారాన్ని—స్వదేశంలోనిది, విదేశాలలోనిది, సైన్యానికి సంబంధించినది, పౌరులకు సంబంధించినది—సేకరించవలసిన బాధ్యతను ఒకేసంస్థకు అప్పగించిన పెద్ద దేశం ప్రపంచంలో కల్లా ఒక్క భారత దేశమే అనవచ్చును. మిగిత దేశాల్లో వేర్వేరు సంస్థలు, అవసరానికి తగిన సంస్థలు విభిన్నంగా లలో రహస్యసమాచార సేకరణ బాధ్యతను ఏమిస్తున్నాయి. ఒకేకేంద్ర సంస్థ ఈ వేర్వేరు సంస్థల కృషిని సమన్వయ పరిచి, సేకరించిన సమాచారాన్ని పరిశీలించి పరిణామాన్ని పద్ధతిలో పెడుతుంది.

భారత దేశంలో పైన్న పరిస్థితి వేరుగా వున్నది. ఈ పరిస్థితి వల్ల సాయుధబలాల దేశీయాంగశాఖ మధ్య తగాదాలకు కారణమవుతున్నది. ఈతగాదాలు అనివార్యమైనవి కావు. నీపిలో చైనీయులేమల్లో వేడి పోటు నప్పటినుండి పాయుధబలాలు, దేశీయాంగ శాఖ మరింత తగువులాడుకుంటున్నాయి. 1947 ఆగస్టు 14 నాటి వరకు గూడచారి సంస్థ బాధ్యతను దేశంలోని రాజకీయాధ్యక్షులపై కన్నేసి వుంచారిది, మొత్తం మీద దేశంలోని గూడచారి పనులను చూడటాని పరిమితం చేశారు. విదేశాలకు, సైన్యానికి సంబంధించిన రహస్యసమాచారాన్ని సేకరించే కార్యభారాన్ని బ్రిటిష్ వారు వీధారలేయ సంస్థను నమ్మి అప్పగించలేదు. ఈ పనిని ఆయాశాఖల్లో విస్తృతపరచ బ్రిటిష్ సంస్థలు చూచుకుంటేనే.

రేపు స్వాతంత్ర్యం వస్తుందనగా శ్రీ నెహ్రూ, సర్దార్ పటేల్ కొద్దిసేపు చర్చించుకుని రహస్య సమాచార సేకరణకు సంబంధించిన లక్ష్యశాఖలను గూడచారి సంస్థకు అప్పగించారు. అనమయంలో దేశం పాకిస్తాన్ విషయంలో తప్పించి విదేశాలకు సైన్యానికు సంబంధించిన రహస్య సమాచార సేకరణను గురించి అస్సే ఆలోచించి పట్టు కనబడద. అప్పట్లో దేశం సైన్యాన్ని అవ నమ్మకంతో చూసిందంటే అర్థంచేసుకోవచ్చును.

కాని వచ్చిన చిక్కు ఏమిటంటే స్వాతంత్ర్యానంతరం ఉన్నత స్థానాలలోని నాయకులు రహస్య సమాచార సేకరణను గురించి మళ్ళా ఒకమాటు ఆలోచించి చూడలేదు. చైనా, పాకిస్తాన్‌లతో యుద్ధాలు జరిగిన సమ్మట కూడా ఈ పరిస్థితి మారలేదు. యుద్ధతంత్రాలకు సంబంధించిన విషయాలు కాకుండా యుద్ధానికి అవసరమైన ఇతర విషయాలను తమ గూడచారి దళాలుసేకరించటానికి అనుమతించాలని సాయుధబలాల వారు ముఖ్యంగా సైన్యంలోని వారు పదేపదే అర్థించినప్పటికీ దానిని అధికారులు లక్ష్య పెట్టలేదు.

ఈ అంశంపై చర్చలు జరుగకపోలేదు కాని అవి విధాయకం అప్పట్లుగా జరిగాయే తప్ప పట్టుదలగా జరుగలేదు. వాటివల్ల కూడా బాగా పరిమితంగా వుండెను. మంత్రివర్గం గూడచారి వ్యవస్థ స్వరూపాన్ని గూర్చి అయినా చర్చించిందా, లేదా అనేది సందేహాస్పదమే. మంత్రివర్గం ఆ అంశాన్ని చర్చించి వుంటే ఈ యావద్విషయాన్ని క్షుణ్ణంగా శాస్త్రీయంగా పరిశీలించవలసిన అవసరం బోధపడి వుండేది. చివరకు దక్కిన ఫలితం ఏమిటంటే మంత్రివర్గం గూడచారి సంస్థ అధిపత్యతను నిలబెట్టి, ఈ సంస్థ ఏ సమాచారాన్ని సరఫరా చేస్తే అనమాచారం తోనే సరిగడువుకోవాలని సాయుధ బలాలకు లభించింది.

ఈ సందర్భంలో గూడచారి సంస్థవార్త తమసంస్థలో సైన్యం, నౌకాబలం, విమాన బలాలకు చెందిన అధికారులు కొంతమంది పనిచేస్తున్న విషయాన్ని ఇంతకు అంత చేసి చెప్పుకున్నారు. ఈ అధికారులంతాఎప్పుడూ సంస్థ ప్రధానకార్యాలయంలో వుండటమే తప్పించి బైటికి వెళ్ళి సమాచారాన్ని సేకరించిన పిపాన పోలేదనే విషయాన్ని మాత్రం వారు ఎత్తలేదు.. ఇది యిలావుండగా త్రివిధ సాయుధ బలాలకు చెందిన గూడచారి దళాలను విస్తరింపజేసి పటిష్టం చేసుకోనిర్చారు. అనలు ఈ మూడుదళాలను ఒకటిగా విలీనంఎందుకుచేయకూడదోబోధపడదు.నమిష్టి గూడచారినమం (జాయింట్ ఇన్టెలిజెన్స్ కమిటీ) యొక్క పెూదాను కొంతవరకు పెంచారు. ఈసంఘం సక్రమంగా సమావేశాలు జరిపేట్టు శ్రద్ధ వహించారు. కాని ఈసంఘంలో నిపుణులైన బైటవారి మాట అటుంచి అంతర్జాతీయ వ్యాపారం, ఆర్థిక వ్యవహారాల మంత్రిత్వ శాఖలలోని అధికారులు చేప్పే విషయాన్ని ఎవరూ ఆలోచించలేదు. రహస్య సమాచార సేకరణ సమస్య విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న దోరణితో కనబడుతున్న స్వాభావిక లక్షణమే యిది.

('స్టేట్స్‌మన్' సౌజన్యంతో)

పోచంపాడు ప్రాజెక్టు సత్వరి నిర్మాణం

కేంద్ర ప్రభుత్వ సహాయ అభ్యర్థనకు తెలంగాణా ప్రాంతీయసంఘం సన్నాహం

(స్వకీయ విలేఖరి)

వరంగల్లు, మే 9 : పోచంపాడు రిజర్వాయర్ ప్రాజెక్టును వలగల ప్రణాళికాలంలోనే పూర్తి చేయడానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని, కేంద్రం యివ్వవలసిన అగత్యాన్ని తెలంగాణా ప్రాంతీయ సంఘంవారు యీ నెల 14 వ తేదీన వస్తున్న కేంద్ర ఆరోగ్యశాఖ సహాయ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్‌ను కల్సుకుని ఆయనకు వివరం చేయడానికి నిర్ణయించుకున్నారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం తెలుగు రాష్ట్ర శ్రీ టి. హయగ్రీవాచారి పత్రికా విలేఖరులకు యీ విషయం చెప్పారు.

ధాన్యం ఉత్పత్తికి వెంటనే నడుపాయాన్ని కలిగించేపోచంపాడు ప్రాజెక్టు సత్వరనిర్మాణావశ్యకత గురించి కేంద్రమంత్రికి వివరించడానికి వెళ్లే రాయబార వర్గంలో ప్రాంతీయ సంఘంలోని వివిధ ఉపసంఘం సభ్యులు వుంటారు.

శ్రీ హయగ్రీవాచారి ఇంకా ఇలా చెప్పారు: "సాలవత్రణాళికలో ప్రణాళికేతరంగా కేంద్ర ప్రభుత్వసహాయంతో చేపట్టదానికిసంకల్పించిన 9 నీటి పారుదల పథకాలలో, పోచంపాడు ప్రాజెక్టును కూడా చేర్చవలసిన అవసరం గురించి తెలంగాణా ప్రాంతీయ సంఘం, కేంద్ర మంత్రికి నచ్చచెప్పడానికి ప్రయత్నిస్తుంది. రెండవ పంచవర్ష ప్రణాళిక ఆఖరుకు వుప్పు రూ 22.75 కోట్ల మిగులు నిధుల విషయంలో ప్రాంతీయ సంఘం వాదనను రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే ఆమోదించింది. 3 వ ప్రణాళిక కాలంలో తెలంగాణా ప్రాంతంలో పనులు అమలుచేయడానికి ఇందులో రూ 18 కోట్లు విడుదల చేయబడినవి. ఇదిగాక తెలంగాణా ప్రాంతానికి 4 వ ప్రణాళికాలంలో 14 కోట్ల రూపాయలు మిగులు జమ అయింది. ఈ మొత్తాన్ని వెంటనే తెలంగాణాపథి కింద జమకట్టవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. వీటివి ప్రాంతీయ సంఘం పరిశీలించే అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించాలి."

1966—67తెలంగాణాలోరూ65కోట్లు రాబడిరాగా 60కోట్లు వ్యయం చేస్తున్నట్లు బడ్జెట్‌లోచూపబడినదని శ్రీ హయగ్రీవాచారి పేర్కొన్నారు. ఈప్రాంతంరాబడియాపత్తా ఇక్కడనే ఖర్చుపెట్టాలని ఆయన అర్థించారు. ఆర్. టి. సి. రోడ్లు, పి. డబ్ల్యు. డి. పనులు, పాఠశాల భవనాల నిర్మాణం, మంచినీటి సరఫరా పథకాలు, ప్రైవేట్ కళాశాల అభివృద్ధి కినపోయవడడానికి ప్రాంతీయ సంఘం వాగ్దానం చేసిందని, వీటిని అమలు చేయడానికి సంఘానికి విధులు [illegible] శ్రీ హయగ్రీవాచారి వివరించారు.

న్యూఢిల్లీ, మే 9: సింహాళం కార్మిక కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. తొండమాన్ నేడు ప్రధాని శ్రీమతి గాంధిని, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజును కలిసికొన్నారు. 1924 భారత సింహాళ ఒప్పందం ప్రకారం తరలాల్సులకు పునరావాసం గురించి చర్చించినట్లు తెలుస్తున్నది.

పాలసరఫరా కేంద్రాలలో తప్పుడు కొలతలు

అర్యా !

జంట నగరాలలో ప్రభుత్వం పాల సరఫరా కేంద్రాలను ఏర్పరచి ప్రజలకు కల్పించిన సౌకర్యము ప్రశంస నీయమైనది. కాని ఈ కేంద్రాల నిర్వహకులు తరచుగా చేయుచున్న అవకతవకలవల్ల ప్రజలకు నష్టందిగా ఉంటున్నది. ఈ కేంద్రములలో పాలు తక్కువగా కొలవడం పరిపాటిగా జరిగిపోవుచున్నది. అంతే కాక చిల్లర డబ్బులు ఇవ్వకపోవడం, తమ అలిమానులకు 'కూపన్' పద్ధతిలోను, కోటా తగ్గించడంలోను పాక్షిక వైఖరి అవలంబించడం జరుగుచున్నది. విద్యానగర్ (పోస్టాఫీసుముందు) కేంద్రము ఇట్టి అవక తవకలకు కేంద్రముగా వుంటున్నది. అపున [illegible] కేంద్రాలను అధికారులు [illegible] తవకల నివారించుటకు మనవిచేయుచున్నాను.

(హైదరాబాదు) జి. విశ్వేశ్వరరావు

శ్రీ సంజ

గోఖలే బోధలు ఆచరణీయం

ఇందిరాగాంధి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 9 ప్రజల జీవిత ప్రమాణాలను అభివృద్ధి చేయడంలో ప్రజా సేవకులు గోపాలకృష్ణ గోఖలే బోధనలను అనుసరించాలని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు చెప్పారు.

మహారాష్ట్రప్రభుత్వం, ఢిల్లీ మేయరు సంయుక్తంగా ఇక్కడ ఏర్పాటు చేసిన గోఖలే శత జయంత్యుత్సవ సభలో శ్రీమతి గాంధి మాట్లాడుతూ పై విధంగా చెప్పారు. రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ మహారాష్ట్రముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్, కమ్యూనిస్టుపార్టీ పార్లమెంటు సభ్యుడు శ్రీ హిరేన్ ముఖర్జీ, శతజయంత్యుత్సవ సంఘ కార్యదర్శి ఆర్. కె. శాదిల్కార్ కూడ గోఖలేకు జోహార్లు అర్పించారు.

నిస్వార్థ సేవయే గోఖలే సిద్ధాంతమని ప్రధానమంత్రి అన్నారు. శ్రీ గోఖలే మహనీయ ప్రజాసేవకుడు, ఉత్తమ భారతీయుడు అంటూ, ఆయనను మహాత్మాగాంధి తమ గురువుగా ఆరాధించారన్నారు.

గోఖలేతో గాంధిజీ సంబంధాన్ని ప్రస్తావించి గోఖలే భావాలను గాంధిజీ రాజకీయాలలో ప్రయోగించారన్నారు. గోఖలే కలలు కన్న లక్ష్యాన్ని చేరడానికి మనం కూడా ప్రయత్నిస్తున్నామన్నారు.

—o:o—

అమెరికాలో కామరాజ్ పర్యటన

సెప్టెంబర్ నెలలో :

జూన్‌లో రష్యాకు ప్రయాణం

న్యూఢిల్లీ, మే 9: కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ వచ్చే సెప్టెంబర్‌లో అమెరికాలో పర్యటింపవచ్చు. అయితే యీ పర్యటనకు తేదీ నిర్ణయం కాలేదు.

అమెరికా రాయబారి శ్రీ చెస్టర్‌బవుల్స్ [illegible] తమను కలిసికొన్నప్పుడు పై నిర్ణయాన్ని శ్రీ కామరాజ్ తెలియజేశారు.

[illegible] నెలలో నివియట్ యూనియన్ [illegible] శ్రీ కామరాజ్ [illegible] పర్యటించవలసిందిగా ఆహ్వానించినట్లు తెలిసింది. ఈ దేశాలలో [illegible] కూడా యింకా నిర్ణయం కాలేదు.

"గోఖలే సిద్ధాంతాలు ఆదర్శప్రాయంకావాలి"

శతజయంతి ఉత్సవాలను ప్రారంభిస్తూ రాష్ట్రపతి ఉద్బోధ

పూనా, మే 9 : రాజకీయాలలో ఆధ్యాత్మిక దృక్పథం అలవర్చుకోవలసిన ఆవశ్యకత, శ్రీ గోఖలే వంటి మహనీయుల జీవితాన్ని వారి ఆదర్శాలను మార్గదర్శికంగా తీసుకోవల్సిన ఆవశ్యకత నేడు ప్రజా సేవారంగంలోగల ప్రతి ఒక్కరూ గుర్తించి ఆచరించాలని, రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ నేడు ఉద్బోధించారు.

గోఖలే శతజయంతి ఉత్సవాలను నేడిక్కడ సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ ప్రధాన కార్యాలయంలో ప్రారంభిస్తూ శ్రీ రాధాకృష్ణన్ ప్రజా సేవకులు, శ్రీ గోఖలే నిస్వార్థిక బుద్ధి త్యాగనిరతిని ఆదర్శప్రాయంగా తీసుకుని పాటించాలి." అని ఉద్బోధించారు.

శ్రీ గోపాలకృష్ణ గోఖలే అత్యుత్తమ స్థాయి ప్రజాసేవాతత్పరతతో కూడిన జీవితాదర్శాలను ఏర్పరుచుకుని జీవితాన్ని ఆధ్యాత్మిక తత్వంగాయం చేసుకున్న మహనీయులు అని రాష్ట్రపతి కొనియాడారు.

ఆయన యింకా యిలా అన్నారు : గోఖలే గారి జీవనంపద, మహాత్మాగాంధిని అమితంగా ఆకర్షించింది. గాంధిజీ, గోఖలే గారిని తమ గురువుగా భావించేవారు. ఆయన మితవాదం యితరుల హక్కులను అభిప్రాయాలను గౌరవించడానికి ఏర్పడ్డదే. ఆయన తీర్మానాలు తార్కికమైనవి సబబైనవిగా ఉండేవి. నేడంతటి త్యాగనిరతి గల ప్రజాసేవకులు దేశానికి కావాలి. మనల్ను సత్య ఋజుమార్గాల మీదకు నడిపించింది రనడే, ఫిరోజుషా మెహతా, దాదాభాయి నౌరోజీ, గోఖలే, గాంధిజీ వంటి వారేనని రాష్ట్రపతి పేర్కొన్నారు.

డా. రాధాకృష్ణన్ సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ వారు ప్రచురించిన గోఖలే ఉన్యాసాలను, మహారాష్ట్ర సమాచార శాఖ ప్రచురించిన గోఖలే సావనీర్‌ను ఆవిష్కరించారు. శతజయంతి సందర్భంగా మహారాష్ట్ర ప్రచార శాఖ లోక్ రాజ్యానే నంచికను సైతం వెలువరిచింది.

సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ అధ్యక్షులు శ్రీ కుంజ్రా తమ స్వాగతోపన్యాసంలో శ్రీ గోఖలే జీవితాన్ని ప్రస్తుతించారు.

ఉపాధ్యక్షులు శ్రీ ఎ. డి. మణీ, నేలలోజంపాటు యీ ఉత్సవాలు జరుగుతాయని తెలియజేశారు.

విదేశీ సహకారంతో మద్రాసు పద్ద ఎరువుల ఫ్యాక్టరీ

త్వరలో నే కేంద్ర నిర్ణయం

న్యూఢిల్లీ, మే 9 : విదేశీ సహకారంతో మద్రాసుపద్ద ఎరువుల కర్మాగారాన్ని నిర్మించే ప్రతిపాదనపై కొలదిరోజులలోనే ప్రభుత్వం ఒక నిర్ణయాన్ని తీసుకొనగలదని పెట్రోలియం, రసాయనాలశాఖామంత్రి శ్రీ వోనిఅలగేశన్ నేడు రాజ్యసభలో తెలియ జేశారు.

భారతదేశంలో నెలకొల్పనున్న ఎరువుల కర్మాగారాలలో అమెరికన్లు పెచ్చు వాటాదారులుగా వుంటారన్న విషయాన్ని గురించి శ్రీ ఎం. పి. భార్గవ, శ్రీ చంద్రదత్‌లు ప్రశ్నించారు.

50 కంటే ఎక్కువశాతం వాటాలు కావాలని అమెరికన్లు పట్టుబట్టారా అని శ్రీ బంకాబిహారీ అడిగారు. మద్రాసు ఫ్యాక్టరీ ప్రభుత్వరంగంలో వుంటుందా, ప్రయివేట్ రంగంలో వుంటుందా అని కూడా ఆయన ప్రశ్నించారు.

శ్రీ అలగేశన్ జవాబిస్తూ, ప్రభుత్వానికి సంబంధించినంతవరకు తక్కువవాటాలతో భాగస్వాములుగా వుండేప్రశ్నే లేదన్నారు. మద్రాసు ఫ్యాక్టరీకి కూడా ఇది వర్తిస్తుందని చెప్పారు. అసలు ఆ ఫ్యాక్టరీని వెలకొల్పడం జరుగుతుందా లేదా అన్న విషయమై త్వరలోనే ప్రభుత్వం నిర్ణయాన్ని ప్రకటిస్తామన్నారు.

విదేశీ భాగస్వామ్యం సమస్యపై మంత్రి వర్గం ఇంకా నిర్ణయం తీసుకోనిమాట వాస్తవమేనా ? ఉపసంఘానికి నివేదించిన సంగతి నిజమేనా అని శ్రీ భార్గవ ప్రశ్నించారు.

ఆ తర్వాత సావధాన తీర్మానానికి మంత్రి సమాధానమిస్తూ, ప్రయివేట్ రంగంలో మాత్రమే విదేశీయులు 50 శాతం మించిన వాటాలను తీసుకొనడానికి అనుమతిస్తామని చెప్పారు. తక్కువవాటాలపద్ద తిప్పై భారత ప్రభుత్వంగాని, ప్రభుత్వ ఎరువులసంస్థగాని విదేశీ ప్రయివేట్ సంస్థలతో భాగస్వామ్యం కలువబోదని ఆయన అన్నారు.

కాంగ్రెసుకు కంపెనీ విరాళాలు

రాబడిపన్ను చట్టంకింద ఖర్చుకాదని హైకోర్టు తీర్పు

అలహాబాదు, మే 9 : ఎన్నికల నిమిత్తం కాంగ్రెసుపార్లమెంటరీబోర్డుకు ఒక కంపెనీ ఇచ్చిన విరాళం రాబడిపన్ను చట్టం 10(2)(15) విభాగం ప్రకారం ఖర్చు క్రిందకు రాదని అలహాబాదు హైకోర్టు ప్రధానన్యాయమూర్తి శ్రీమాన్ చందనేడు తీర్పుయిచ్చారు.

కాన్పూరులోని జి. కే. కాటన్ స్పిన్నింగ్ అండ్ మ్యాన్యుఫాక్చరింగ్ మిల్స్ వారు యు. పి. కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డుకు ఇచ్చిన సొమ్ము గురించి రాబడిపన్ను అప్పీలేట్ ట్రిబ్యునల్ హైకోర్టుకు నివేదించింది.

ప్రధానమంత్రిపై సభా హక్కుల తీర్మానం

ప్రతిపాదనకు సభాపతి నిరాకరణ

న్యూఢిల్లీ, మే 9 : ఒరిస్సాలో అకలి చావులను గురించి లోకసభ చర్చిస్తున్న సమయంలో, మహారాష్ట్రలో జల్ప పద్ద జరిగే రైతుల సభలో పాల్గొన వలసిందని అపోర శాఖామంత్రికి సలహా యివ్వడం ద్వారా సభ పట్ల ప్రధాన మంత్రి అగౌరవం చూపినందుకు, శ్రీమతి గాంధిపై వచ్చిన హక్కుల తీర్మానాన్ని ప్రతిపాదించడానికి నేడు సభాపతి అనుమతి యివ్వలేదు.

ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ మధులిమాయే యీ హక్కుల తీర్మానాన్ని ప్రతిపాదించ దలిచారు. ఆయన అపోర శాఖామంత్రి ప్రకటన గురించి ఒక పూనా పత్రిక ప్రచురించిన వార్తను పేర్కొన్నారు. "పనివేళ లోక్ సభలో ఒరిస్సాపై ఒక ప్రకటన చేయవలసి ఉంది. కాని ఇక్కడకు వచ్చే విషయమై ప్రధాన మంత్రిని అడిగాను. రైతుల సభకు ముందు వెళ్లవలసిందనీ, వారు మనకు ఆహారం యిస్తారనీ, లోకసభ ఆహారం యివ్వదనీ ఆమె అన్నారు" అని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పినట్లు యీ పత్రిక ప్రచురించింది.

ఈ వార్తను శ్రీ సుబ్రహ్మణ్యం ఖండించిన తర్వాత, సభాపతి తమ నిర్ణయాన్ని తెలియ జేశారు. ప్రధాని అలాంటి సలహా యివ్వలేదని, పైగా సభాపతి అనుమతిని కోరమని చెప్పారని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

తామావిధంగా ఏమీ చెప్పలేదని ప్రధాని తెలిపారని సభాపతి చెప్పారు.

తమ పూర్వ ప్రకటనను ప్రధాని ఖండించ వచ్చునని, అలాంటి మాటల పల్ల సభ గౌరవం కోల్పోయినట్లుంటుందని డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా అనగా, ఆయనను సభాపతి మందలించారు.

చైనా చే మూడవ అణ్వస్త్ర పాటవ పరీక్ష

పారిస్, మే 9 :

చైనా నేడు మూడవ అణ్వస్త్ర పాటవ పరీక్ష జరిపింది ఈసారి చైనా ధర్మో న్యూక్లియర్ బాంబును ప్రేల్చింది

చైనా పశ్చిమ ప్రాంతంలో మూడవ అణ్వస్త్రాన్ని నేటి సాయంకాలం 4 గంటలకు విజయవంతంగా ప్రేల్చినట్లు నవచైనా వార్తా సంస్థ వెల్లడి చేసింది.

తమ పొరుగువారు, ప్రపంచ శాంతి భద్రతలకు చైనా జరిపిన యీ మూడవ పరీక్ష మరింత ముప్పుకలదని యీ ప్రకటనలో పేర్కొన్నారు.

పార్టీ యొక్క సామ్యవాద నిర్మాణ కృషికి యిది మరొక విజయమని కూడా పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీకి సాంకేతిక నిపుణులకు, సైనికులకు, యీ పరీక్షతో సంబంధం గల అందరికీ యీ ప్రకటన ద్వారా శుభాకాంక్షలు తెలియ జేశారు.

ఈ అణ్వస్త్ర పరీక్ష చైనా జరుపుతుందని అందరూ అనుకున్నదే.

గత శుక్రవారమే జపాన్ ప్రభుత్వ ప్రతినిధి యీ పరీక్ష మంగళ వారం జరుగుతుందని చెప్పారు. బహుశా యీ సారి జరిపే పరీక్ష ఉదజనిబాంబు తయారీకి ప్రాథమిక పరీక్ష కాగలదని కూడా ఆయన తెలిపారు.

అమెరికా తన మిత్ర దేశాలకు పంపిన నెలలోనే యీ విషయాన్ని హెచ్చరిక ద్వారా తెలియ జేసింది.

చైనా 1964 అక్టోబరు 18 న తేదీన మొదటి అణ్వస్త్రాన్ని, 1965 మే 14 న తేదీన రెండవ అణ్వస్త్రాన్ని ప్రయోగించింది.

చైనా ప్రయోగించిన మొదటి అణ్వస్త్రం 1945 లో హిరోషిమాపై అమెరికా వేసిన అణుబాంబుతో సమానమైన శక్తిని 20 వేల టన్నుల టి. ఎన్. టి. శక్తిని కలిగి వున్నది. చైనా రెండవ అణ్వస్త్రం యింతకన్నా శక్తివంతమైంది.

చైనాలో ఉక్కు కర్మాగారం

యుద్ధ పరికరాలకోసం కాదట

న్యూఢిల్లీ, మే 9 : చైనాలో పశ్చిమ జర్మనీ సహాయంతో నిర్మింపబడే ఉక్కు కర్మాగారం [illegible] యుద్ధ పరికరాల తయారీకే వినియోగిస్తారని జరగదని, పశ్చిమ జర్మనీ ప్రభుత్వం భారత్ ప్రభుత్వానికి హామీ యిచ్చినట్లు శ్రీ స్వరణ్‌సింగ్ నేడు లోక్ సభలో చెప్పారు.

ఈ హామీ యిచ్చినా సరే, భారత్ దృష్టిలో చైనాలో యీ ఉక్కు కర్మాగారం నిర్మాణం అత్యంతహానికరమేనన్న సంగతి పశ్చిమ జర్మనీ ప్రభుత్వానికి తెలియ జేయడం జరిగిందని విదేశాంగ మంత్రి చెప్పారు.

—:o:—

చైనా పరీక్ష :

అమెరికా వ్యాఖ్య

వాషింగ్టన్, మే 9: చైనా కొత్త అణ్వస్త్ర పాటవ పరీక్షల్ల అంతర్జాతీయ రంగంలో తీవ్రమైన పరిణామాలు సంభవిస్తాయని అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్ వ్యాఖ్యానించారు.

విదేశ నవోయంపై సెనేట్‌విదేశ వ్యవహారాల ఎదుట శ్రీ రస్క్ యిస్తున్న సాక్ష్యం పూర్తయ్యే సమయంలో చైనా పరీక్షల గురించి ఆయన తెలిపారు.

ఈ మూడవ బాంబు తీవ్రత గత రెండు బాంబుల తీవ్రతో సమానమైనదనీ అమెరికా అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే యీ ప్రయోగానికి సంబంధించిన తమ పరిశోధనల ఫలితాల వివరాలను వారు వివరించ లేదు.

—:o:—

త్వరగా పంటకువచ్చే చెరుకు రకాలు

పండించేందుకు ప్రోత్సాహం :

రాజ్యసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మే 9 : త్వరగా పంటకు వచ్చే చెరకు రకాలు పండించేందుకు, రైతులను ప్రోత్సాహించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ అన్నాసాహెబ్ షిండే నేడు రాజ్య సభలో శ్రీ ఎన్. పాత్రా ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

త్వరగా పంటకు వచ్చే రకాలను పండించటం వల్ల చెరకు ఫ్యాక్టరీలు సెప్టెంబర్ లోనే ఉత్పత్తి ప్రారంభించటానికి వీలు కలుగుతుంది. చక్కెర పరిశ్రమ సంవత్సరంలో కొన్నినెలలకు మాత్రమే పరిమితమైనదిగనుక, ఆకాలాన్ని పొడిగించినట్లయితే ఉత్పత్తి ఖర్చు తగ్గి, వినియోగదారులకు, చెరకు పండించే వారికి, పరిశ్రమకు ప్రయోజనం చేకూరుతుంది.

చెరకు పండించేందుకు, కేంద్ర నిధి నుంచి నత్రజని ఎరువుల ప్రత్యేక కోటా యిచ్చే విషయం కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని శ్రీ షిండే చెప్పారు.

2 కారవెల్లే విమానాలు ఫ్రాన్స్‌నుంచి కొనుగోలు

న్యూఢిల్లీ, మే 9: ఒక్కొక్కటి రు. 152.43 లక్షల వంతున, ఫ్రాన్సునుంచి కారవెల్లే విమానాలను కొంటున్నట్లు నేడు రాజ్యసభలో శ్రీ ఎం. పి. భార్గవ ప్రశ్నకు రవాణాశాఖామంత్రి శ్రీ సంజీవరెడ్డి సమాధానం ఇచ్చారు. ఈ ఒప్పందం పై గతఏప్రిల్ 21 న సంతకాలు జరిగాయి. ఇదివరలో కారవెల్లే విమానం ఖరీదు రు. 148.64 లక్షలు.

మంత్రుల ఆస్తి పాస్తుల వివరాలు

పార్లమెంటుకు నివేదించాలని సభ్యుల పట్టుదల : పరిశీలిస్తానని సభాపతి హామీ

న్యూఢిల్లీ, మే 9 : కేంద్ర మంత్రులు లక్షిస్తి పాస్తుల వివరాలను పార్లమెంటు ఎదుట పెట్టాలని నేడు లోక్ సభలో సభ్యులు పట్టుబట్టారు.

"మంత్రుల కోరిక ప్రత్యేకంగా రూపొందించిన ప్రకటన నిబంధనలకు అనుసరించి కేంద్ర మంత్రి పర్వ సభ్యులందరూ ప్రధాన మంత్రికి తమ లక్షిస్తి పాస్తుల వ్యాపార లావాదేవీల వివరాలు తెలియ జేయాలని శ్రీమతి ఇందిరాగాంధి నేడు లోక్ సభలో చెప్పారు.

ఈ వివరాలను పార్లమెంటు ఎదుట పెట్టాలని, శ్రీయుతులు హరేన్ ముఖర్జీ, హెచ్. వి. కామత్‌లు కోరారు.

కాంగ్రెసు సభ్యుడైన శ్రీ పిడియా నారాయణ్, విదేశాలలో మంత్రులకు, ఇతర రాజకీయ పక్ష నాయకులకు గల లక్షిస్తి పాస్తుల లెక్కలు వివరంగా పార్లమెంటు ఎదుట పెట్టాలని కోరారు.

శ్రీ మధులిమాయే ఎత్తికు సమాధానంగా సభాపతి యీ ప్రశ్నను పరిశీలించుతానని చెప్పారు.

మంత్రులకు ఒక ప్రవర్తన నియమావళిని నిర్ణయించేముందు ప్రభుత్వం, ప్రతిపక్షాలవారిని సంప్రదించుతారా ? అన్న ఎస్.జి. రంగ ప్రశ్నకు "లేదండీ" అని లోక్‌సభ నాయకుడు శ్రీ సత్యనారాయణసిన్హా చెప్పారు.

న్యూఢిల్లీ, మే 9: ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతాకృపలానీ, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కమలాపతి త్రిపాఠి నేడు విడివిడిగా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌తో సంప్రదించారు. ఆరోపిత ఫలితంగా యీ రెండు పార్టీలమధ్య పరిస్థితిపై చర్చించారని తెలుస్తోంది.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు శ్రీ కామరాజుతో కలిసికొన్నప్పుడు ఉత్తరప్రదేశ్ వ్యవహారాలను కూడా చర్చించారు. శ్రీమతి కృపలానీ నిన్న తమ వర్గం వాదాన్ని ప్రధానికి తెలియజేశారు.

రాబీ పంట ఉత్పత్తి మొత్తం

18.8 మిలియన్ టన్నుల ఉంటుందని అంచనా

న్యూఢిల్లీ, మే 9 : ముఖ్యమైన రబీ పంటల ఫలసాయం యీ సారి 18.8 మిలియన్ టన్నులు దాకా ఉండ గలదని అంచనా అయినా యీ మొత్తం ఉత్పత్తి పోయిన ఏడాదితో పోల్చి చూస్తే పెద్ద ఎక్కువేమీ లేదు.

ఈ వివరాలు రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానపూర్వకంగా తెలియ జేసిన శ్రీ గోవింద మీనన్ యీ ఏడాది రబీ పంటలో లోటు 1.4 మిలియన్ టన్నుల దాకా ఉండవచ్చునన్నారు.

ఒక్కొక్కదిన గల దిగుబడి మండలం సంవత్సరం మధ్య కాలంలో యిప్పుడు పునరుద్ధరించడం సాధ్యం కాదని, ఆ తర్వాత, నిపుణుల సలహాలను, పంట తీరును బట్టి కొత్త నిర్ణయం తీసుకోడం జరుగుతుందని శ్రీ గోవింద మీనన్, శ్రీ వాజపాయి ప్రశ్నకు సమాధానంగా తెలియ జేశారు.

ఆహార ధాన్యాల విధానంపై నిపుణుల సంఘం యీ మండలాల గురించి పరిశీలించుతున్నదీ. వారివివేదిక అందిన తర్వాత గోధుమ దిగుబడి మండలాలకు సంబంధించి నిర్ణయాలు తీసుకోడం జరుగుతుంది. అని ఆహార శాఖ సహాయ మంత్రి చెప్పారు.

లోక్ సభలో రాజ్యాంగాన్ని సవరించే బిల్లు

న్యూఢిల్లీ, మే 9 : ఒక రాష్ట్రానికి లేదా కేంద్ర పాలిత ప్రాంతానికి చెందిన భూభాగాన్ని మరో దానిలో కలిపేటక కొత్త రాష్ట్రాన్ని ఏర్పరిచే అధికారాన్ని ప్రభుత్వానికి యిచ్చే ఎటువంటి సవరణ బిల్లును నేడు లోక్ సభలో పెట్టారు.

ఈ సవరణ బిల్లు రాజ్యాంగంలోని మూడవ అంశాన్ని (ఆర్టికల్) సవరించేటందుకు ఉద్దేశింపబడ్డది.

ఈ బిల్లు ముసాయిదాలో పేర్కొనబడక పోయినా యీ సవరణను కొనితేవడం పంజాబ్‌లోని కొన్ని భాగాలు హిమాచల్ ప్రదేశ్‌ను విస్తరింప చేసి కొత్త పంజాబ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడానికే ప్రవేశపెడుతున్నారని భావింప బడుతున్నది.

న్యూఢిల్లీ, మే 8 : దేశంలో ముడిఇనుము ఉత్పత్తి ఈ ఏడాది ఫిబ్రవరిలో 23.66000 టన్నుల వరకు నిర్ధారించినట్లు, భారత ఖనిజ విభాగంవారిద్వారా తెలుస్తోంది.

న్యూయార్క్ పత్తి మార్కెట్

న్యూయార్క్,	మే 9
సంవత్సర తరి	22.40
ముగింపువరకు	22.40

పాకిస్తాన్ చే 14 అతిక్రమణలు

లోక్‌సభలో చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 9: గత మార్చి 15 వ తేదీనుంచి పాకిస్తాన్ 14 సార్లు భారత్ భూభాగంపై అతిక్రమణలు జరిపిందని రక్షణమంత్రి శ్రీ చవాన్ నేడులోక్‌సభలో శ్రీ యశ్‌పాల్‌సింగ్ ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

ఇందులో ఆరు అతిక్రమణలు కాశ్మీర్ లోనూ, నాలుగు రాజస్థాన్‌లోనూ, ఒకటి త్రిపురలోనూ, రెండుఅస్సాంలో ఒకటి పశ్చిమ బెంగాల్‌లోను సంభవించాయి.

అవసరమైన సందర్భాలలో పాక్ అధికారులకు నిరసన తెల్పటం జరిగిందని శ్రీ చవాన్ అన్నారు.

—:o:—

ఇండోనీసియాచే సింగపూర్ గుర్తింపు

టుంకు అబ్దుల్ రహమాన్ విమర్శ

క్వాలాలంపూర్, మే 9: మలేసియా పట్ల వక్రమైన వైఖరిని అవలంబించకుండా ఇండోనీసియా సింగపూర్‌ను గుర్తించినట్లయితే, ఆ గుర్తింపును మలేసియాపట్ల విద్రోహచర్యగా భావించగలమని, మలేసియా ప్రధానమంత్రి శ్రీ టుంకు అబ్దుల్ రహమాన్ నేడిక్కడ అన్నారు.

—:o:—

దక్షిణ మండల జాతీయ వాలీబాల్ పోటీలు

ఆంధ్రటీముల ఎన్నిక

గుంటూరు, మే 9: ఈ నెల 12 నుంచి 15 వ తేదీవరకు మద్రాసులో జరిగే దక్షిణ మండల జాతీయ వాలీబాల్ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు యీ క్రింది టీములను ఎంపిచేసినట్లు ఆంధ్ర వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి తెలియజేస్తున్నారు.

పురుషుల జట్టు: శ్రీ జి. గోపీచంద్ (కెప్టెన్), మహమ్మద్ అన్వారుద్దీన్ (వైస్ కెప్టెన్), ఎం. సుబ్బారావు, సి. హెచ్. కృష్ణమూర్తి, ఎ. గోవిందప్ప, డాక్టర్ కె. రాజారావు, డాక్టర్ పి. శ్రీహరిరావు, శ్రీ ఎస్. కనకారావు, ఎ. జగన్మోహనరావు, ఎ. రమణారావు, ఎం. ఆర్. మూర్తిసెట్టి జి. బాబూరావు.

జూనియర్ టీమ్: శ్రీ ఎస్. సత్యనారాయణ(కెప్టెన్),శ్రీ కె. మోహనారావు (వైస్ కెప్టెన్), వి. ప్రభాకరరావు, ఎ. సాంబశివరావు, సి. సత్యనారాయణ కె. బి. రామారావు, వి. మోహనరావు, జి. వెంకటేశ్వరరావు, టి. గోపాలరావు, ఎ. కుమారస్వామి, కె. కృష్ణారెడ్డి.

స్టాండ్‌బై: శ్రీ ఎస్. సత్యనారాయణ, శ్రీ కె. ఆర్. రామమోహనరావు.

పురుషుల జట్టుకు శ్రీ డి. కుమార్, జూనియర్ జట్టుకు శ్రీ ఎ. ఎల్. రావు మేనేజర్లుగా వ్యవహరిస్తారు.

హిందూస్థాన్ మెషీన్ టూల్స్ లిమిటెడ్
హైదరాబాద్
Advertisement No. H.M.T V/AD/Hyd. R/019

కావలెను

1. ఉద్యోగము : సీనియర్ లేబొరేటరీ అసిస్టెంటు 'బి'
జీతము స్కేలు : రు. 240—18—420—20—440
వయస్సు : 30 యేండ్ల లోపు.
అర్హతలు మరియు అనుభవము : గుర్తింపబడిన యే యూనివర్సిటీ నుండిగాని సైన్సు కెమిస్ట్రీ మరియు లెక్కలు సబ్జక్టులుగా, సైన్సు సబ్జక్టులతో ఇంటర్మీడియట్ లేదా మెట్రిక్యులేషన్ లేబొరేటరీలో కనీసము 3 యేండ్ల అనుభవము ఉండవలెను.
2. ఉద్యోగము : జూనియర్ టూవర్‌వైజర్ (సివిల్ ఇంజనీరింగ్).
జీతము స్కేలు : రు. 240—18—420—20—440.
వయస్సు : 30 యేండ్ల లోపు.
అర్హతలు మరియు అనుభవము: అభ్యర్థులు గుర్తింపబడిన యూనివర్సిటీ నుండి సివిల్ ఇంజనీరింగులో 3 యేండ్ల డిప్లొమా పొందియుండి, టవుసు ప్లానింగు మరియు రోడ్లు వేయించుట, శానిటరీ మరియు అందుకు సంబంధించిన ఇతర పనులయందు కనీసము 5 యేండ్ల అనుభవము ఉండవలెను.
3. ఉద్యోగము : సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్.
జీతము స్కేలు : రు. 195—15—375.
వయస్సు : 30 యేండ్లకు లోపు.
అర్హతలు మరియు అనుభవము: ఇండియాలో గాని, విదేశములో గాని గుర్తింపబడిన పంక్తి నుండి ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష లేక దానికి సమానమైన పరీక్ష ప్యాసై యుండవలెను. మరియు పోలీసు/మిలిటరీ సర్వీసునందు గాని మరియు లేక యితర ప్రభుత్వ రంగ సంస్థ లందుగాని కనీసము 7 యేండ్ల అనుభవము కలిగియుండవలెను. తమ ఉద్యోగ కాలములో గుర్తింపబడిన ప్రతిభ గలవారికి ప్రాధాన్యత చూపబడును.
4. ఉద్యోగము : అసిస్టెంటు సూపరింటెండెంటు (పర్సనల్).
జీతము స్కేలు : రూ. 195—15—375.
వయస్సు : 35 యేండ్ల లోపు.
అర్హతలు మరియు అనుభవము : ప్రభుత్వము గుర్తించిన యూనివర్సిటీ నుండి పట్టభద్రుడు ఉండవలెను. ప్రభుత్వ/వ్యాపార అర్హతైన సంస్థలందు కనీసము 3 యేండ్ల అనుభవము ఉండవలెను. ఆఫీసు డైవర్సిటీ కార్యక్రమాలందు స్టైలింగ్ పద్ధతులు, షార్ట్‌హాండ్ మరియు టైప్‌రైటింగుల యందును గాంచి ప్రవేశము కలిగి యుండవలెను. ప్రభుత్వ శాఖలయందు/ వ్యాపార సంస్థలయందలి పర్సనల్ డిపార్టుమెంటులలో అనుభవము కలిగియున్న దరఖాస్తుదారులకు ప్రాధాన్యత చూపబడును.
5. ఉద్యోగము : ఫైర్ ఆఫీసర్.
జీతము స్కేలు : 195—15—375.
వయస్సు . 30 యేండ్ల లోపు.
అర్హతలు మరియు అనుభవము : ఎస్. ఎస్. ఎల్. సి. లేక దానికి సమానమైన పరీక్ష ప్యాసై యుండవలెను. రాష్ట్ర/కేంద్ర ప్రభుత్వ ఫైర్ సర్వీస్ ట్రెయినింగ్ స్కూలు నందు శిక్షణ పొందియుండవలెను. తెలుగు మరియు ఇతర స్థానిక భాషలు తెలిసి యుండవలెను. కనీసము 5 యేండ్ల కాలము ప్రభుత్వము లేక పెద్ద పారిశ్రామిక సంస్థయందలి ఫైర్ సర్వీసులందు అనుభవము ఉండవలెను.
6. ఉద్యోగము : ఫర్నేహాండ్ 'బి' (ఛాంబరీ).
జీతము స్కేలు : రు. 195—15—375.
వయస్సు : 35 యేండ్లకు లోపు.
అర్హతలు మరియు అనుభవము : ఎస్. ఎస్. ఎల్. సి. లేక దానికి సమానమైన పరీక్ష ప్యాసై యుండవలెను. హౌల్డింగునందు, ఐ. టి. ఐ. మరియు పూర్తి చేసి యుండవలెను. లేక పేరుగల పరిశ్రమనందు ఫోర్మాండరీ వృత్తిలో అప్రెంటిస్‌షిపుమని, కర్మాగారాలు పూర్తి చేసి యుండవలెను. పైన ఇచ్చిన ఫోర్మాండరీలో కనీసము 5 యేండ్ల అనుభవము నేడు లోకసభలో తెలియచేయవలెను. మరియు పోలీసు/ మిలిటరీ సర్వీసునందు గాని మరియు లేక యితర ప్రభుత్వ రంగ సంస్థ లందుగాని కనీసము 7 యేండ్ల అనుభవము కలిగియుండవలెను. తమ ఉద్యోగ కాలములో గుర్తింపబడిన ప్రతిభ గలవారికి ప్రాధాన్యత చూపబడును.
4. ఉద్యోగము : అసిస్టెంటు సూపరింటెండెంటు (పర్సనల్).
జీతము స్కేలు : రూ. 195—15—375.
వయస్సు : 35 యేండ్ల లోపు.
అర్హతలు మరియు అనుభవము : ప్రభుత్వము గుర్తించిన యూనివర్సిటీ నుండి పట్టభద్రుడుగా ఉండవలెను. ప్రభుత్వ/వ్యాపార అర్హతైన సంస్థలందు కనీసము 3 యేండ్ల అనుభవము ఉండవలెను. ఆఫీసు డైవర్సిటీ కార్యక్రమాలందు స్టైలింగ్ పద్ధతులు, షార్ట్‌హాండ్ మరియు టైప్‌రైటింగుల యందును గాంచి ప్రవేశము కలిగి యుండవలెను. ప్రభుత్వ శాఖలయందు/ వ్యాపార సంస్థలయందలి పర్సనల్ డిపార్టుమెంటులలో అనుభవము కలిగియున్న దరఖాస్తుదారులకు ప్రాధాన్యత చూపబడును.
5. ఉద్యోగము : ఫైర్ ఆఫీసర్.
జీతము స్కేలు : 195—15—375.
వయస్సు . 30 యేండ్ల లోపు.
అర్హతలు మరియు అనుభవము : ఎస్. ఎస్. ఎల్. సి. లేక దానికి సమానమైన పరీక్ష ప్యాసై యుండవలెను. రాష్ట్ర/కేంద్ర ప్రభుత్వ ఫైర్ సర్వీస్ ట్రెయినింగ్ స్కూలు నందు శిక్షణ పొందియుండవలెను. తెలుగు మరియు ఇతర స్థానిక భాషలు తెలిసి యుండవలెను. కనీసము 5 యేండ్ల కాలము ప్రభుత్వము లేక పెద్ద పారిశ్రామిక సంస్థయందలి ఫైర్ సర్వీసులందు అనుభవము ఉండవలెను.
6. ఉద్యోగము : ఫర్నేహాండ్ 'బి' (ఛాంబరీ).
జీతము స్కేలు : రు. 195—15—375.
వయస్సు : 35 యేండ్లకు లోపు.
అర్హతలు మరియు అనుభవము : ఎస్. ఎస్. ఎల్. సి. లేక దానికి సమానమైన పరీక్ష ప్యాసై యుండవలెను. హౌల్డింగునందు, ఐ. టి. ఐ. మరియు పూర్తి చేసి యుండవలెను. లేక పేరుగల పరిశ్రమనందు ఫోర్మాండరీ వృత్తిలో అప్రెంటిస్‌షిపుమని, కర్మాగారాలు పూర్తి చేసి యుండవలెను. పైన ఇచ్చిన ఫోర్మాండరీలో కనీసము 5

తాష్కెంట్ ప్రకటన అమలులో ప్రతిష్టంభన

లోక్‌సభలో శ్రీ స్వరణ్ సింగ్ ఒప్పుకోలు: పాక్ వైఖరి ఇందుకు కారణమని వివరణ

న్యూఢిల్లీ మే 10

ఏవో కొన్ని స్వల్ప అంశాలు తప్పితే, తాష్కెంట్ ప్రకటన లోని విషయాల అమలులో ప్రతిష్టంభన ఏర్పడినట్లు విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నిన్న లోక్‌సభలో అంగీకరించారు. ఉభయ దేశాల మధ్య మామూలు సంబంధాలు నెలకొల్పడంలో పాకిస్తాన్ అనుసరించిన మొండివైఖరే దానికి కారణమని ఆయన పేర్కొన్నారు.

తాష్కెంట్ ప్రకటన అమలులో ఎంతవరకు పురోగతి సాధించారని శ్రీ హెచ్. పి. మోదీ, తదితరులు అడిగిన ప్రశ్నలకు శ్రీ స్వరన్‌సింగ్ సమాధానమిస్తూ పై విధంగా చెప్పారు.

సైన్యాల ఉపసంహరణ, దౌత్య సంబంధాల పునరుద్ధరణ యుద్ధ కైదీల మార్పిడి విషయంలో మాత్రం తాష్కెంట్ ప్రకటన అమలు జరిగిందని, తపాలా, టెలికమ్యూనికేషన్ సంబంధాలు కూడా పరిమితంగా పునరుద్ధరింపబడినవని శ్రీ స్వరన్‌సింగ్ తెలిపారు.

భారత పట్ల తన యుద్ధ వైఖరిని పాకిస్తాన్ కొనసాగిస్తుండటం పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో చేసిన ప్రకటనను గురించి ఆయన ప్రస్తావిస్తూ, "ఇది దురదృష్టకర" మన్నారు. ఇతర దేశాలు యుద్ధ వైఖరి అవలంబించడంవల్ల కలిగిన ఫలితాన్ని పాకిస్తాన్ స్మరించుకొంటే మంచిదని ఆయన అన్నారు.

అయితే పాకిస్తాన్ అధ్యక్షుడు హృదయపూర్వకంగా సంతకంచేసిన తాష్కెంట్ ప్రకటన భారత్—పాకిస్తాన్‌ల మధ్య సంబంధాలకు మార్గదర్శి కాగలదని తాను ఆశిస్తున్నానని ఆయన చెప్పారు.

శ్రీ డి. పి. శర్మ మాట్లాడుతూ, ఇప్పుడు కాశ్మీర్ తరహాలోనే సియాల్‌కోట రంగంలో ఒక కాల్వ నిర్మించబడేవరకు పాకిస్తాన్ తీసుకొంటున్న చర్య తాష్కెంట్ ప్రకటనకు అనుగుణమేనా ? అని ప్రశ్నించారు. సరిహద్దులో రజాకార్లు, ముజాహిద్‌లకు స్థిర [illegible] అక్రమ [illegible] ఉపయోగించుకొనుటకు పాకిస్తాన్ [illegible] ఉపన్యాసం వార్త [illegible] ప్రస్తావించారు. [illegible] అయితే [illegible] ఇటువంటి [illegible] విరుద్ధమన్న [illegible] పంపించినప్పటికీ వాస్తవం కాదు. పాకిస్తాన్ ఉద్దేశం ఏమయినప్పటికీ, జమ్మూ—కాశ్మీర్‌లోకి అక్రమ ప్రవేశకులను పంపడంలో అది విజయం సాధించలేక పోయిందని తెలిపారు.

మరి కొన్ని ప్రశ్నలకు శ్రీస్వరన్‌సింగ్ సమాధానమిస్తూ, తాష్కెంట్ ప్రకటన కింద తన విధులను, బాధ్యతలను నెరవేర్చడంలో పాకిస్తాన్ విఫలం కావడంవల్ల సోవియెట్ యూనియన్ సహజంగా బాధ చెందుతున్నదని, తాష్కెంట్ ప్రకటన అమలులో పాకిస్తాన్ వైఖల్యాన్ని గురించి భద్రతా మండలికి ఫిర్యాదు చేయడం అవసరమని తాను భావించడం లేదని చెప్పారు.

యుద్ధ విరమణ శ్రేణికి అవతల వైపున పూంఛ్‌పై పాకిస్తాన్ సైనిక కట్టడాలను నిర్మిస్తున్నదన్న విషయం ప్రభుత్వానికి తెలుసుగదా ? అని శ్రీ మహావీర్‌త్యాగి ప్రశ్నించారు. పాక్ అక్రమిత కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమన్న విషయం ఆయన ప్రస్తావించారు.

శ్రీ స్వరన్‌సింగ్ సమాధానమిస్తూ, యుద్ధ విరమణ ఒప్పందం ఉల్లంఘన జరిగినపుడల్లా ఆ విషయం భద్రతామండలి, సమితి పరిశీలకుల దృష్టికి తేవడం జరిగిందని, పాకిస్తాన్ సైనిక కట్టడాలను నిర్మిస్తున్నట్టు భారత ప్రభుత్వానికి సమాచారం అందినదని తెలిపారు.

"ప్రతీకారం సాధించడమా ? లేక ప్రచారం ద్వారా పాకిస్తాన్ ప్రజలపట్ల మన మైత్రిని వ్యక్తం చేయడమా ? ఏ విధానం అవలంబించాలి దేశాన్ని ప్రభుత్వం ఆదేశిస్తుందో?" తెలుపవలసిందిగా శ్రీమతి శారదా ముఖర్జీ కోరారు.

సభ్యులాలి అభిప్రాయం, శ్రీ స్వరన్ సింగ్ స్థూలంగా అంగీకరిస్తూ, శాంతి యుతంగాపాకిస్తాన్‌తో వివాదాల పరిష్కారానికి ప్రభుత్వ స్థాయిలో మన కృషిని కొనసాగించవలసివున్నదని, భారత, పాకిస్తాన్‌ల మధ్య సంబంధాలు స్థావనకు షరతులను రూపొందించేందుకు కూడా మనం కృషి చేయవలసివున్నదని అన్నారు. ప్రస్తుత తరుణంలో పాకిస్తాన్ నాయకులు యుద్ధ వైఖరిని విశ్వసిస్తున్నందువల్ల పై విధానాన్ని కొనసాగించడం కష్టమని, అయితే ఉద్రిక్తత సడలించేందుకు భారత తన కృషిని కొనసాగించగలదని చెప్పారు.

నాగార్జునసాగర్ డామ్‌పని తిరిగిప్రారంభం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 10: నవ్వెండులోజుల విరామం అనంతరం నాగార్జునసాగర్ డామ్ నిర్మాణపనిని మళ్లీ నేటి ఉదయం ప్రారంభమైనదని ప్రాజెక్టు నిర్వహణాధికారి, పి. డబ్ల్యు. డి. అధికారి కార్యదర్శి శ్రీ జి. ఎ. నరసింహారావు తెలిపారు.

శ్రీ నరసింహారావు ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, గత 12 రోజులోను పనిలో కలిగిన నష్టాన్ని ఎలా భర్తీచేయాలన్న విషయంపై ఇంజనీర్లతో చర్చించేందుకు తాను నేటి సాయంకాలం నాగార్జునసాగర్ వెడుతున్నానని చెప్పారు. ఎల్లుండి హైదరాబాద్ తిరిగివస్తానని ఆయన అన్నారు.

నాగార్జునసాగర్ డామ్ నిర్మాణపు పని మళ్లీ ప్రారంభమయినదన్నవార్త ఈ డామ్ నిర్మాణపనిలోవున్న 30 వేలమంది కార్మికులకు సంతోషం కలిగించింది. ఈ కార్మికులందరికి దినభత్యం ఇస్తున్నందువల్ల, ఇటీవల మాచెర్ల సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమ్మె కారణంగా డామ్‌పని నిలచిపోయి ఈ కార్మికులంతా ఇబ్బందులకు గురిఅయ్యారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు మాచెర్ల సిమెంట్ ఫ్యాక్టరీనుంచే సిమెంట్ సప్లయి అవుతుంది. నిన్న మధ్యాహ్నం మాచెర్ల సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు సమ్మె విరమించి పనిలో చేరారు. నీకి తెలియజేసింది.

లారీ, బస్సు ప్రమాదానికి ఇద్దరి మృతి

విజయవాడలో దుర్ఘటన

విజయవాడ, మే 10: నిన్న సాయంత్రం యీ రోజు మధ్యాహ్నం యిక్కడ జరిగిన లారీ, బస్సు ప్రమాదాల మూలంగా యిద్దరు వ్యక్తులు వెంటనే ప్రాణాలు కోల్పోయారు. ఇద్దరు సైకిల్ మీద పోతున్నవారే. బస్సు పోతున్న వైపు పోతున్నవారే. ఒకరికి వీపు మీద గుండా తలమీదుగా లారీ పోయింది. మరొకరికి పొట్టమీద గుండా తలమీదుగా బస్సు పోయింది.

నిన్న సాయంకాలం లారీ ప్రమాదానికి గురి అయిన వ్యక్తి సుమారు 23 సంవత్సరాల ప్రాయంగల యువకుడు. పోరంకి వాస్తవ్యుడు అని చెప్పబడుతోంది. పోరంకి వైపునుండి సైకిల్‌మీద విజయవాడవైపు వస్తుండగా యీ దుస్సంఘటన జరిగింది.

ఈ మధ్యాహ్నం 12.30 గంటలకు నల్లపాడు రైలు బ్రిడ్జి క్రింద జరిగిన దుస్సంఘటనలో 42 సంవత్సరాల వ్యక్తి బలిఅయిపోయాడు. ఖమ్మంనుండి విజయవాడకు వచ్చే ఆర్.టి.సి. బస్సు విజయవాడకు వస్తున్నది. 1వ టర్నుకు నుండి విజయవాడ 2వ టర్నుకు ఒకవ్యక్తి సైకిల్ మీద వస్తూ యీ ప్రమాదానికి గురిఅయినాడు. ఈ వ్యక్తిని యింకా ఎవ్వరు గుర్తు పట్టలేదు. బస్సు అక్కడే పెట్టి వుంది. డ్రయివరు, కండక్టరు మాత్రం లేరు.

పట్టణ పోలీసు డిప్యూటీ సూపరింటెండంటు శ్రీ ఎన్. నరసింహులు నాయుడు పర్యవేక్షణలో పట్టణ పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ సింగరాజు బందరురోడ్డుమీద సంఘటనను సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ విజయసింగ్ సహాయంతోను, సబ్‌వే క్రింద సంఘటనను శ్రీ జగన్మోహనరావు సహాయంతోను దర్యాప్తు చేస్తున్నారు.

చైనాలో జర్మనీ ఉక్కు కర్మాగారం

భారత్ అభ్యంతరం

న్యూఢిల్లీ, మే 10—చైనాలో సాలినా 20 లక్షల టన్నుల దిగుబడి ఇచ్చే ఉక్కు కర్మాగారాన్ని నిర్మించి పెడుతామని కొన్ని జర్మనీ సంస్థలు బట్టబయలుచేసుకున్నాయి అన్నవార్త పట్ల భారతదేశం తన ఆందోళనను పశ్చిమ జర్మనీకి తెలియజేసింది.

సమష్టి కృషిద్వారా స్వయంసమృద్ధిసాధన

ఢిల్లీ సభలో రక్షణ మంత్రి చవాన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 10 దేశంలో స్వయంసమృద్ధిని సాధించడానికి సమష్టి కృషి అవసరమని రక్షణ మంత్రి శ్రీ వై బి చవాన్ నిన్న ఇక్కడి అన్నారు.

పార్లమెంటు భవనంఆవరణలో "శాస్త్రీయ విజ్ఞానం స్వయం సమృద్ధి" అన్న అంశంపై ఏర్పాటయిన ప్రదర్శనానికి శ్రీ చవాన్ ప్రారంభోత్సవం చేస్తూ, రాజకీయమైన, పరిపాలనా సంబంధమైన చర్యల ద్వారానే స్వయం సమృద్ధిని సాధించ జాలమన్నారు.

సమష్టి కృషి ద్వారా, నిర్ణీత పథకం ప్రకారం దానిని సాధించాలన్నారు. ఆర్థిక, రక్షణ తదితర రంగాలలో స్వయం సమృద్ధి అవసరమని, శాస్త్రీయ పద్ధతులద్వారా కృషి లేనిదే, స్వయం సమృద్ధిని గురించి మాట్లాడడం కేవలం వినాదం కాగలదని ఆయన చెప్పారు.

వ్యవసాయ, రక్షణ, పారిశ్రామిక రంగాలను ఆధునికం చేయడం శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధిపరచడం అత్యవసరమని ఆయన చెప్పారు.

ఉక్కు శాఖామంత్రి శ్రీ టి. ఎన్. సింగ్ మాట్లాడుతూ స్వయంసమృద్ధిని సాధించడానికి శాస్త్రీయ దృక్పథం ఒక్కటే మార్గమన్నారు.

ఐ. ఏ. ఎస్. గ్రూప్ విమానాన్ని ,టాంకుల నిర్ధారణక శతఘ్నిని, 75 మిల్లీమీటర్ల శతఘ్నిని ప్రదర్శనలో ప్రదర్శించారు.

కేరళ బంద్ ఉద్యమం

27 న జరుపుటకు సమర సమితి నిర్ణయం

ఎర్నాకులం, మే 8 : వామపక్షాలకు చెందిన కేరళ సమరసమితి ఈనెల 27 వ తేదీన రెండవ "కేరళబంద్" జరుపుటకు నిర్ణయించింది.

ఎక్కువ అవుతున్న ఆర్థిక సంక్షోభం గురించి ప్రభుత్వమునకు తెలియజేసేదృష్టితో యీ బంద్ జరపాలని సమరసమితి నిర్ణయించింది.

ఆహారకొరత, ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల, విద్యుచ్ఛక్తి కొరతతో కలిగిన పారిశ్రామిక ప్రతిష్టంభన, తక్కువవేతనాల ఫలితంగా ఉపాధ్యాయులు పౌరఉద్యోగులలో అసంతృప్తి నిరుద్యోగం, పీటన్నిటివలన రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఏర్పడిందని సమరసమితి పేర్కొన్నది. నేడు జరిగిన ఒక సభలో రెండవ కేరళబంద్ జరపాలనే తీర్మానానికి వచ్చారు.

బందరు నేషనల్ కళాశాల పునరుద్ధరణ నిధి సేకరణకోసం చలనచిత్ర కళాకారులు [illegible] 9 వ తేదీన బందరులో ప్రదర్శించి యిచ్చినప్పటి ఫొటో. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ బలరామిరెడ్డి ప్రసంగించారు. శ్రీమతి అంజలిదేవి, కుమారి కృష్ణకుమారి, శ్రీమతి సావిత్రి, బిషప్ ఆనందరావు, శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ప్రభృతులనుకూడా చూడవచ్చును.

రాజధానిలో గోపాలకృష్ణ గోఖలే శతజయంత్యుత్సవాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగిన సభలో ప్రముఖుల నివాళి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 10: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిన్నరాత్రి గోపాలకృష్ణ గోఖలే శతజయంత్యుత్సవాలు సరోజినీదేవి హాలులో జరిగినవి.

సాంస్కృతిక వ్యవహారాలమంత్రి శ్రీ పి. వి. జి. రాజు శతజయంత్యుత్సవసభకు అధ్యక్షత వహించారు.

స్వామి రామానందతీర్థ, శ్రీ పి. వి. నరసింహారావు, డాక్టర్ ఎన్. శ్రీదేవి, శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ ఎన్. వి. సత్యలేకర్, గోపాలకృష్ణ గోఖలేను శ్లాఘిస్తూ ఉపన్యాసాలు చేశారు.

రాజకీయాలు ఆధ్యాత్మికదోరణిలో కొనసాగాలని గోఖలే అభిప్రాయం అని శ్రీ తెన్నేటి విశ్వనాథం పేర్కొన్నారు.

గాంధిజీ యీ అభిప్రాయానికి ఇష్టపడి, అట్టు ఆధ్యాత్మికదోరణిలో రాజకీయాలు నడిపించుటకు కృషిచేశారని శ్రీ విశ్వనాథం అన్నారు.

"గోఖలే జాతీయ నాయకుడు, గొప్ప సాంఘిక రాజకీయ సంస్కర్త. వారి జీవితం ప్రతి ఒక్కరికీ దర్పణం వంటిది. స్త్రీవిద్యకు స్త్రీల స్వేచ్ఛకు పాటుపడిన కొద్దిమంది గొప్ప నాయకులలో ఒకరు"అని డాక్టర్ శ్రీదేవి తమ ఉపన్యాసంలో గోపాలకృష్ణ గోఖలేకు జోహార్లు అర్పించారు.

స్వామి రామానందతీర్థ మాట్లాడుతూ, ప్రాక్‌పశ్చిమాలకు గోఖలే వారధివంటివారనీ భారతీయ ఆత్మ వారిద్వారా ప్రస్ఫుటం అయిందనీ వారు స్థాపించిన "సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ" మనకు వారు అందించిన గొప్ప సంపద అనీ అభిప్రాయపడినారు. హిందూ ముస్లిములూ, ఏకం కావాలన్న నినాదం లందించిందివారేనని, తరువాత ఆ విషయం గాంధిజీ చేపట్టటం జరిగిందనీ అన్నారు. కుల మత బేధాలు తొలగాలని వారు వాదించారు అని స్వామి రామానందతీర్థ ఉపన్యసించారు.

న్యాయశాఖమంత్రి శ్రీ నరసింహారావు—మాట్లాడుతూ గోఖలే గొప్ప గణితశాస్త్రవేత్త, ఎక్కడ అనీ, వారి మేధాశక్తులోను సిద్ధపడిలోను భారతీయుడుగానే జీవించారని పేర్కొన్నారు. త్యాగనిరతి వైరాగ్యం యీ రెండూ గోఖలే జీవితంలో ముఖ్య అంశాలని పేర్కొన్నారు. అందరూ యీ సుగుణాలను ఉన్నత మార్గంలో పురోగమింపచేయాలని శ్రీ నరసింహారావు ఉద్బోధించారు.

దేశంలో నిర్బంధ ప్రాథమికవిద్య అమలు జరగాలని గోఖలే వాంఛించారని యింకా యీ లక్ష్యం నెరవేరలేదనీ శ్రీ నరిలాల గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ అన్నారు. ఈ లక్ష్య సాధనయే గోఖలేకు సముచిత భక్త్యంజలి కాగల దన్నారు.

శ్రీ సత్యలేకర్ ఉపన్యసిస్తూ, 1909 లో బెనారస్‌లో జాతీయ కాంగ్రెసు సమావేశంలో మాట్లాడుతూ, "స్వరాజ్యం" గురించి తమ అభిప్రాయం ప్రకటించారనీ, భారతీయులు తమంత తామే పరిపాలన నిర్వహించుకోవాలని వారు కోరారని పేర్కొన్నారు.

విద్యాభివృద్ధికి ఆయన ఎంతో ఆతురత చూపేవారనీ, ఇన్నిసిరుల గడిచినప్పటికీ ఈ విషయంలో చెప్పుకోదగినదిజరుగలేదనీఅన్నారు.

శ్రీ పి. వి. జి. రాజు అధ్యక్షుని తుదిపలుకులలో "గోఖలే గొప్ప విద్యాసంస్కర్త అనీ, ప్రతి ఒక్కరికీ చదవటం వ్రాయటం చేతనయి వుండాలని వాంఛించారనీ అన్నారు. ప్రస్తుతం దేశంలో అక్షరాస్యత 30 శాతమేనని మాటికి మారుగురు అక్షరాస్యులు అయేట్టు మనం ప్రయత్నించాలనీ శ్రీ పి. వి. జి. రాజు అన్నారు.

విద్యకు ఎక్కువగా ఖర్చుచేసి యీ లక్ష్యం సాధించుటకు మనం అందరం సమైక్యంగా కృషిచేయాలని అన్నారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఎస్. అనంతరామన్ వందనసమర్పణ చేశారు.

సమాచార, పౌరసంబంధాల డైరెక్టరు శ్రీ టి. రామచంద్రరావు ఈ సభలకు అన్ని హంగులను ఏర్పాటు చేశారు. ఉపన్యాసకులందరినీ వారు పుష్పమాలలతో అంకరించారు.

అదివో సమాచార, పౌరసంబంధాలసహాయ డైరెక్టరు శ్రీ కన్వాల్ ప్రసాద్ కన్వాల్, శ్రీ కె. నరసింహశాస్త్రి గోఖలేపై పద్యాలను చదివి వినిపించారు.

—:o:—

బొంబాయిలో గోఖలే శత జయంతి

బొంబాయి, మే 9 : దేశం అంతటితో పాటు నేడు బొంబాయినగరంకూడా గోపాలకృష్ణగోఖలే శతజయంత్యుత్సవాలను జరుపుకున్నది. నగర పుష్య భాగంలోని 'పార్టు' ప్రాంతంలో శతజయంతి సభ జరిగింది. ఈ సందర్భంగా, మహారాష్ట్రవిద్యామంత్రి శ్రీ ఎం. డి. చౌధురి గోఖలే విగ్రహం ఒకదానికి పుష్పమాలాంకృతం చేశారు. పురప్రముఖులు అనేకులు సభకు హాజరయి గోఖలే పట్ల తమ భక్తిభావాలు ప్రదర్శించారు.

రాజకీయ పరిస్థితిపై నివేదిక రచన

అతివాద కమ్యూనిస్టు పార్టీచే ఉపసంఘం నియామకం

కలకత్తా, మే 10 : దేశంలోని రాజకీయ పరిస్థితిపై ఒక ముసాయిదా నివేదికను తయారుచేయడంకోసం, అతివాద కమ్యూనిస్టుపార్టీ పోలిట్ బ్యూరో నిన్న ద్విసభ్య సంఘాన్ని నియమించింది. శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్, శ్రీ జ్యోతిబాసు ఈ సంఘంలో సభ్యులుగా వున్నారు.

పార్టీ ప్రతినిధి శ్రీ పి. రామమూర్తి నిన్న ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ గత 16 నెలలలో దేశంలో సంభవించిన రాజకీయ పరిణామాలనేకాకుండా ఆర్థిక పరిణామాలను కూడా ఈ సంఘం పరిశీలించి జూన్ ఎనిమిదవ తేదీన జరిగే పోలిట్‌బ్యూరో సమావేశంలో నివేదికను సమర్పిస్తుందని తెలియజేశారు.

అతివాద కమ్యూనిస్టుపార్టీస్థితి, ఇతర వామపక్షాలతో దాని సంబంధాలను కూడా సంఘం మదింపు చేస్తుంది.

వచ్చే సార్వత్రిక ఎన్నికల గురించి వివిధ రాష్ట్రాలవారి నివేదికలను పోలిట్‌బ్యూరో గత మూడు రోజులుగా పరిశీలిస్తుందని శ్రీరామమూర్తి అన్నారు. ఇంతవరకు పంజాబ్ తమిళనాడు, కేరళ పార్టీల నివేదికలు సమర్పించబడినాయి.

పోలిట్ బ్యూరో ప్రస్తుత సమావేశం మొన్న 7వ ప్రారంభమైనది. సమావేశం కాలాన్ని ఒకరోజు పొడిగించారు.

సభ్యులలో అభిప్రాయ భేదాల మూలంగా బ్యూరో తన పనిని ముగించలేదన్న విషయాన్ని శ్రీ రామమూర్తి నిరాకరించారు.

బొంబాయిలో జరుగుతున్న అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ సమావేశానికి సంబంధించిన అంశాలనుగురించి శ్రామికవర్గం తరపున ఉద్యమాన్ని ప్రారంభించడంలో ఏ ఐ. టి. యు. సి. కి తాము ఏవిధంగా తోడ్పడగలమన్న విషయాన్ని గురించికూడా పోలిట్ బ్యూరో చర్చించినదని ఆయన చెప్పారు.

సార్వత్రిక ఎన్నికలకు ముందుగా పార్టీ మహాసభ జరగడానికి అవకాశా లున్నాయన్నారు.

పార్లమెంట్ భవనంలో నేతాజీ చిత్రపటం

త్వరలో ఆవిష్కరణ

న్యూఢిల్లీ, మే10—నేతాజీ సుభాస్ చంద్రబోస్ నిలువెత్తు చిత్రపటాన్ని త్వరలో పార్లమెంటు భవనంలో అలంకరిస్తారు.

శ్రీ భూపాన్ ముఖర్జీ చిత్రంచిన ఈ పటాన్ని నేతాజీ సహచరుడు శ్రీబిరేన్‌రాయ్ (ఎం. పి.) లోక్‌సభ సభాపతి శ్రీ హుకుమ్ సింగ్‌కు బహూకరించారు. ఈ చిత్ర పటాన్ని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి పార్లమెంటు ప్రస్తుత సమావేశం ముగిసేలోగా, పార్లమెంటు లైబ్రరీ హాలులో ఆవిష్కరించగలరని భావించబడుతున్నది.

గాంధీ నెహ్రూ అస్థికలు కొనిపోయిన రైలు పెట్టెల నమూనాలు

న్యూఢిల్లీ, మే 10— మహాత్మాగాంధి, జవహర్లాల్ నెహ్రూల అస్థికలను త్రివేణి సంగమంలో కలపడానికి అలహాబాద్ తీసుకుని పోయిన రైలుపెట్టెల నమూనాలను, రైల్వేల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్, గాంధి స్మారక సంగ్రహాలయానికి, నెహ్రూ మ్యూజియంకు నేడిక్కడ జరిగిన సభలో బహూకరించారు. ఈ నమూనాలు ఒక్కొక్కటి ఆరు అడుగుల ఉన్నవి.

గాంధి స్మారక సంగ్రహాలయ తరపున అధ్యక్షులు శ్రీ ఆర్. ఆర్. దివాకర్, నెహ్రూ మ్యూజియం తరపున అధ్యక్షురాలైన శ్రీమతి ఇందిరాగాంధి ఈ నమూనాలను స్వీకరించారు.

కత్తెంబ్లు కావలెను

శాల్లలు, షర్టింగులు నుంచి కుట్టుపనికి అమ్ముటకు నిబంబ్లు కావలెను. బహుమతులు అడుగం. శాంపిల్సుపంపితం. Hema Knitting Works, Chowk Gur Mandi, Ludhiana

మీ వాడ్ని ఫస్టుఫారంలో చేర్పించరూ ?
అందుకు
'శ్రీ గిరిజా గైడ్'
ఉత్తమ సాధనము
శ్రీ గిరిజా వాణి పబ్లిషర్సు
విజయవాడ—1

కాకినాడ పారిశ్రామిక ప్రదర్శనమును తప్పక వచ్చి చూడండి!
తేది 12—5—66 సాయంత్రము 5 గంటలకు
గౌ॥ డాక్టర్ ఎమ్ చెన్నారెడ్డి
(ఆంధ్రప్రదేశ్ ఆర్థిక & పరిశ్రమల మంత్రి)
గారిచే ప్రారంభింపబడును.
కాకినాడ, ఆంధ్రప్రదేశ్
మీర్‌జా అన్వర్ బేగ్, కన్వీనర్,
శ్రీకాకుళం & స్పెషల్ ఆఫీసరు, కాకినాడ మునిసిపాలిటీ

పుష్పము మీఅదృష్టం చెప్పగలదు
ఎంతవిస్తృత్తులో ఏమి జరుగబోవునదీ,మీనరియొక్క వర్తనుగురించి మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒకపోస్టుకార్డు పైన మీకు ఇష్టమగుఒకపుష్పముపేరునూ, మీరువ్రాయుతేదీ, వేళవివరములునూ, నరియొక వివరినామాయునూ వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిశాస్త్రములోని రహస్యగణితసూత్రములంగా మేముగుణించి, మీరు కార్డువ్రాసినతేదీలగాయుతు 12మానములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో,ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు,ఆరోగ్యవిషయం,సరదేశగమనము,తీర్థయాత్రలు,వివాహము,స్త్రీసుఖం,సంతానం,నిధినిక్షేపములు,లాటరీ,ఆకస్మికద్రవ్యలాభంమొదలగువానినిగురించిపునఃవ్రాయగా మాసువారిగా వ్రాసి రు.1.25 పైసలకు మాత్రము వి.పి.గా పంపగలం.(వి.పి.ఖర్చులు ప్రత్యేకం).దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మాపూర్వపైన పంపబడును. మేముపంపిన భోగట్టా మీకుతృప్తిగాలేనియెడల పైకమువాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.
Pt DEV DUTT SASTRY Raj Jyothishi (A M P) Jullundur city.





మరణం

మా తండ్రిగారయిన
చందన లక్ష్మీనరసింహారావుగారు
ది 5—5—1966 వ తేదీ సాయంత్రం గం. 4—30 లకు స్వర్గస్థులైనారని తెలియపర్చుటకు చాలా చింతించుచున్నాము.
ది 19—5—1966 వ పెద్దకర్మ జరుగును గావ తెలియపర్చుచున్నాము
ఇట్లు,
వేణుతురుమిల్లి, గుడివాడ తాలూకా
చందన ధర్మారావు, చందన రామారావు, చందన వెంకట సుబ్బారావు

Printed and Published for Nageswar Rao Estates (Private) Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3. Editor S. Sambhu Prasad. Phone: Vijayawada 2667, 2660.